ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -318 పేజీలు - 08 వెల - 04/-

బుధవారం 8 అక్టోబర్ 2025

# తెలంగాణపై టీడీపీ ఫోకస్..!

## తెలంగాణ టీడీపీ నేతలతో చంద్రబాబు కీలక సమావేశం...

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు చాలా కాలం తర్వాత తెలంగాణ పార్టీ వ్యవహారాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. తెలంగాణలో పార్టీకి మళ్లీ పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా ఆయన కీలక నేతలతో సమావేశమయ్యారు. సంస్థాగత నిర్మాణంపై దృష్టి పెట్టి, క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకలాపాలను ముమ్మరం చేయాలంటూ తెలంగాణ టీడీపీ నేతలకు దిశానిర్దేశం చేశారు.

- ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో సమావేశం
- కమిటీల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్
- తెలంగాణలో పార్టీ పునర్నిర్మాణంపై ప్రధాన చర్చ
- రాష్ట్రవ్యాప్తంగా 1.78 లక్షల సభ్యత్వ నమోదు
- కమిటీల నియామకం వేగవంతం చేయాలని ఆదేశం

2లో.



# స్వగ్రామంలో ముఖ్యమంత్రి


**కుటుంబ సభ్యులతో కలిసి సోదరుడి సంవత్సరీకానికి హాజరైన చంద్రబాబు**

**సంవత్సరీక పూజా కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు, భువనేశ్వరి, ఇందిర, నారా లోకేశ్, గిరీష్, రోహిత్**



**చంద్రగిరి,అక్టోబర్ 7ఆంధ్ర ప్రగతి :** సోదరుడి సంవత్సరీకానికి హాజరైన సీఎం చంద్రబాబు మూడు గంటలపాటు స్వగ్రామమైన చంద్రగిరి మండలం నారావారిపల్లెలో గడిపారు. కుటుంబ సభ్యులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దీనికోసం ఆయన ఉండవల్లిలోని నివాసం నుంచి హెలిప్యాడ్‌లో బయలుదేరి మంగళవారం ఉదయం 11.20 గంటలకు ఎ.రంగంపేట వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. అక్కడ్నుంచి రోడ్డు మార్గాన 11.30 గంటలకు నారావారిపల్లెలోని ఇంటికి వచ్చారు. ఇంట్లో నారా రామ్మూర్తి నాయుడికి విస్తర (11వనెల బట్టలు పెట్టడం) కార్యక్రమంలో పాల్గొన్నారు. మధ్యాహ్నం 12.25 గంటలకు సీఎం చంద్రబాబు, సతీమణి భువనేశ్వరి, కుమారుడు, మంత్రి నారా లోకేశ్, రామ్మూర్తి నాయుడి సతీమణి ఇందిర, కుమారులు నారా గిరీష్, నారా రోహిత్, సీఎం సోదరి హైమావతి, ఇతర కుటుంబ సభ్యులు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని,మిగతా 2లో...

# మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కమిటీ



- పవన్ కల్యాణ్ చొరవతతో ప్రభుత్వ నిర్ణయం
- కమిటీ ఏర్పాటు చేస్తూ అధికారికంగా ఉత్తర్వులు జారీ
- కమిటీలో కీలక శాఖల కమిషనర్లు, జిల్లా కలెక్టర్
- మత్స్యకార ప్రతినిధులకు కూడా కమిటీలో చోటు
- సీఎం, మంత్రికి ధన్యవాదాలు తెలిపిన పవన్ కల్యాణ్

కాకినాడ **అక్టోబర్ 7ఆంధ్ర ప్రగతి :** కాకినాడ జిల్లా ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కార దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచన మేరకు, ఈ సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించేందుకు ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తూ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది.మిగతా 2లో...

# మన వాదనలు బలంగా వినిపిద్దాం

- బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో నేడు విచారణ
- మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి ముందస్తు సమాలోచనలు
- న్యాయవాదులు అభిషేక్ సింఘ్వీ, సిద్దార్థ దవేకు పిలుపు



హైదరాబాద్**అక్టోబర్ 7ఆంధ్ర ప్రగతి :** 'బీసీ రిజర్వేషన్లకు సంబంధించి కామారెడ్డి డిక్లరేషన్ మొదలుకుని అసెంబ్లీలో తీర్మానం వరకూ పార్టీ తరపున, ప్రభుత్వం తరపున చేసిన అన్ని ప్రయత్నాలనూ హైకోర్టుకు నివేదిద్దాం%' అని ముఖ్యమంత్రి రేవంత్% మంత్రివర్గ సహచరులకు, కాంగ్రెస్ నేతలకు దిశా నిర్దేశం చేశారు.మిగతా 2లో...


# లిక్కర్ స్కామ్ కేసు.. చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి హైకోర్టులో చుక్కెదురు




- మద్యం కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్ తిరస్కరణ
- ఈ కేసులో 39వ నిందితుడిగా ఉన్న మోహిత్‌రెడ్డి
- మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుమారుడే మోహిత్‌రెడ్డి

2లో.

# భౌతికశాస్త్రంలో ముగ్గురికి నోబెల్... క్వాంటం ప్రపంచాన్ని కళ్లకు కట్టిన శాస్త్రవేత్తలు




2లో.

- %2025 సంవత్సరానికి భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతి ప్రకటన
- ముగ్గురు అమెరికా శాస్త్రవేత్తలను వరించిన ప్రతిష్ఠాత్మక పురస్కారం
- జాన్ క్లార్క్, మైఖేల్ డివోరెట్, జాన్ మార్టినిస్‌లకు సంయుక్తంగా అవార్డు
- కంటికి కనిపించే సర్క్యూట్‌లో క్వాంటం ప్రభావాల గుర్తింపు

# కాంగ్రెస్‌లో 'దుమారం'!


## సహచర మంత్రి లక్ష్మణ్‌పై పొన్నం 'నోటి దురుసు'..అనుచిత వ్యాఖ్యలు



- బహిరంగ క్షమాపణకు దళిత సంఘాలు డిమాండ్
- 'అడ్లూరి'ని నేనేం అనలేదు.. ఇదంతా బీఆర్ఎస్ కుట్రేనన్న ప్రభాకర్
- ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు.. అధిష్టానానికి ఫిర్యాదు చేస్తా: అడ్లూరి
- పార్టీలో ప్రకంపనలు.. సర్దుబాటుకు అధిష్టానం యత్నం

కరీంనగర్ **అక్టోబర్ 7ఆంధ్ర ప్రగతి :** సహచర మంత్రిపై నోరు జారిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ ప్రభుత్వానికి కొత్త తలనొప్పి తెచ్చి పెట్టారు. సమావేశానికి సమయానికి రాలేదన్న అసహనంతో దళిత మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను ఉద్దేశించి 'ఆ దున్నపోతుగానికేం తెలుసు' అంటూ బాడీ షేమింగ్‌పై చేసిన వ్యాఖ్యల వీడియో మిగతా 2లో...






# వైసీపీ డిజిటల్ బుక్... సొంత నేతలకే సెగ...

## మాజీ ఎమ్మెల్యేపై ఫిర్యాదు

- టీడీపీకి కౌంటర్‌గా వైసీపీ తెచ్చిన డిజిటల్ బుక్
- మొదటికే మోసం... సొంత పార్టీ నేతలపైనే ఫిర్యాదులు
- మడకశిర మాజీ ఎమ్మెల్యే తిప్పేస్వామిపై రెండు ఆరోపణలు
- చైర్మన్ పదవికి రూ. 25 లక్షలు తీసుకున్నారని ఓ కౌన్సిలర్

2లో.

# ఆర్‌బీఐ గ్యారెంటీతో త్వరలో డిజిటల్ కరెన్సీ!




- ప్రైవేట్ క్రిప్టోకరెన్సీలను ప్రోత్సహించేది లేదని కేంద్రం స్పష్టీకరణ
- ఆర్‌బీఐ గ్యారెంటీతో త్వరలో డిజిటల్ కరెన్సీ
- రక్షణ లేనందునే క్రిప్టోలపై అధిక పన్నులు : పీయూష్ గోయల్
- ఖతార్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై చర్చలు వేగవంతం

**న్యూఢిల్లీఅక్టోబర్ 7ఆంధ్ర ప్రగతి :** దేశంలో క్రిప్టోకరెన్సీ భవిష్యత్తుపై కేంద్ర ప్రభుత్వం మరోసారి తన వైఖరిని స్పష్టం చేసింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) లేదా దేశీయ కరెన్సీ వంటి ఎలాంటి ఆధారం లేని ప్రైవేట్ క్రిప్టోకరెన్సీలను తాము ప్రోత్సహించబోమని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ తేల్చిచెప్పారు. దీనికి ప్రత్యామ్నాయంగా ఆర్‌బీఐ గ్యారెంటీతో కూడిన మిగతా 2లో...

# ఏఐ రంగంలో గ్లోబల్ హబ్‌గా మారే సత్తా భారత్‌కు ఉంది

- ఆన్‌లైన్‌లో నా డీప్ ఫేక్ వీడియోలు కూడా చూశాను: నిర్మలా సీతారామన్
- పెట్టుబడిదారుల కోసం సెబీ, ఎన్‌పీసీఐ ప్రత్యేక యూపీఐ హ్యాండిల్స్
- యూపీఐ ఐడీ, ఖాతా వివరాలు సరిచూసేందుకు 'సెబీ చెక్' ఫీచర్

2లో.



## ఆర్‌బీఐ గ్యారెంటీతో త్వరలో డిజిటల్ కరెన్సీ!

(మొదటి పేజి తరువాయి)

అధికారిక డిజిటల్ కరెన్సీని త్వరలోనే తీసుకురానున్నట్లు ప్రకటించారు. దోహాలో పర్యటిస్తున్న సందర్భంగా పీయూష్ గోయల్ మాట్లాడుతూ "ఎలాంటి సార్వభౌమ లేదా ఆస్తిపరమైన మద్దతు లేని క్రిప్టోకరెన్సీలను మేం ప్రోత్సహించడం లేదు. ప్రజలు నష్టపోకూడదనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నాం. అందుకే వాటిపై నిషేధం విధించకపోయినా, వాటి వినియోగాన్ని నిరుత్సాహపరిచేందుకు భారీగా పన్నులు వేస్తున్నాం" అని వివరించారు. భారత ప్రభుత్వం తీసుకురాబోయే డిజిటల్ కరెన్సీ ప్రయోజనాల గురించి ఆయన వివరిస్తూ "ఆర్‌బీఐ హామీతో రానున్న ఈ డిజిటల్ కరెన్సీ ద్వారా లావాదేవీలు మరింత సులభతరం అవుతాయి. కాగితం వాడకం గణనీయంగా తగ్గుతుంది. ప్రస్తుత బ్యాంకింగ్ వ్యవస్థ కన్నా వేగంగా, పారదర్శకంగా లావాదేవీలు జరపవచ్చు. అన్నింటికంటే ముఖ్యంగా, ప్రతి లావాదేవీని గుర్తించే సౌలభ్యం ఉంటుంది" అని తెలిపారు. ఇదే పర్యటనలో భాగంగా భారత్, ఖతార్ మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడులను విస్తరించే లక్ష్యంతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ)పై చర్చలు జరిపినట్లు గోయల్ వెల్లడించారు. ఖతార్ వాణిజ్య మంత్రితో జరిపిన సమావేశంలో ఈ చర్చలను వేగవంతం చేయాలని ఇరు దేశాలు అంగీకరించినట్లు తెలిపారు. "వచ్చే ఏడాది మధ్య నాటికి లేదా మూడో త్రైమాసికం లోపు ఈ ఒప్పందాన్ని ఖరారు చేయగలమని భావిస్తున్నాం" అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఇరు దేశాల మధ్య వాణిజ్యం 14.15 బిలియన్ డాలర్లకు చేరింది. ఈ ఒప్పందం ద్వారా ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలని ఇరు దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఇప్పటికే యూఏఈతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకున్న భారత్, త్వరలో ఒమన్‌తో కూడా ఇలాంటి ఒప్పందంపై సంతకం చేయనుంది.

## చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి హైకోర్టులో చుక్కెదురు

**అమరావతి అక్టోబర్ 7ఆంధ్ర ప్రగతి :**
వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుమారుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసులో ఆయన దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. మద్యం కుంభకోణానికి సంబంధించిన కేసులో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి 39వ నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో తనపై నమోదైన కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం, ఆయన అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోలేదు. వాదనలు విన్న అనంతరం మోహిత్‌రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. హైకోర్టు నిర్ణయంతో మోహిత్‌రెడ్డికి ఈ కేసులో నిరాశే ఎదురైంది.

## స్వగ్రామంలో ముఖ్యమంత్రి

(మొదటి పేజి తరువాయి)

శాప్ చైర్మన్ రవినాయుడు రామ్మూర్తి నాయుడి ఘాట్‌కు చేరుకుని నివాళులర్పించారు. అక్కడ్నుంచి 12.55 గంటలకు ఇంటికి బయలుదేరారు. సీఎం ఇంటి ముందున్న వందలాది మంది ప్రజలు, కార్యకర్తల నుంచి అర్జీలను స్వీకరించారు. దాదాపు అరగంట పాటు ప్రజలతో ఉన్నారు. అనంతరం ఇంటిలోపలకు వెళ్లిన ఆయన మధ్యాహ్నం 2.10 గంటలకు హెలిప్యాడ్‌కు బయలుదేరారు. ఆ సమయంలోనూ ఇంటి ముందున్న బాధితుల నుంచి అర్జీలను స్వీకరించారు. అనంతరం ఎ.రంగంపేట నుంచి హెలికాప్టర్‌లో సీఎం, మంత్రి లోకేశ్ ఉండవల్లికి తిరుగు ప్రయాణమయ్యారు. మధ్యాహ్నం 3.30 గంటలకు సీఎం సతీమణి నారా భువనేశ్వరి రోడ్డు మార్గంలో రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుని హైదరాబాదు వెళ్లారు.

## మన వాదనలు బలంగా వినిపిద్దాం

(మొదటి పేజి తరువాయి)

ఇందులో భాగంగా ట్రిబుల్ టెస్ట్ (సామాజిక ఆర్థిక కులగణన సర్వే, డెడికేషన్ కమిషన్ ఏర్పాటు,జీవో విడుదల) కూడా పాసయ్యామంటూ న్యాయస్థానానికి విడమరిచి చెప్పాలని ఆయన సూచించారు. సుప్రీంకోర్టులో బీసీ రిజర్వేషన్ల పిటిషన్ కొట్టేసిన సంగతి విదితమే. కాగా బుధవారం ఈ అంశం హైకోర్టులో విచారణకు రానుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో సీఎం రేవంత్ మంత్రులు, కాంగ్రెస్ నేతలతో సమావేశమయ్యారు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఈ భేటీలో పాల్గొన్నారు. రిజర్వేషన్లపై హైకోర్టులో తీర్పు ఏ విధంగా రావచ్చు? అది అనుకూలంగా వస్తే ఏం చేయాలి? ప్రతికూలమైతే ఎలా స్పందించాలి? అనే అంశాలపై సీఎం ఈ సందర్భంగా వారితో సుదీర్ఘంగా సమాలోచనలు చేశారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను అమలు చేసేందుకు తమ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందనే విషయాన్ని కోర్టుకు నివేదించాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ మేరకు బలమైన వాదనలు వినిపించేందుకు వీలుగా సుప్రీంకోర్టులో కేసును వాదించిన న్యాయవాదులు అభిషేక్ సింఘ్వీ, సిద్దార్థ దవేలను రప్పించాలని కోరారు. రాష్ట్రంలో చేపట్టిన సామాజిక, ఆర్థిక కుల గణన, దాంతోపాటు డెడికేషన్ కమిషన్ ఏర్పాటు, అనంతరం అసెంబ్లీలో తీర్మానించిన విషయాలను న్యాయస్థానం దృష్టికి తీసుకుపోవాలని సూచించారు. ఆ మేరకే జీవో ఇచ్చిన విషయాన్నీ ప్రస్తావించారు. ఇదే సమయంలో ఇతర రాష్ట్రాల్లో రిజర్వేషన్ల అమలు విధానాన్ని ఏకరువు పెట్టాలన్నారు. తాము ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి కులగణనను చేపట్టామనీ, తదనుగుణంగా రిజర్వేషన్లకు ఆమోదముద్ర వేయాలంటూ కేంద్రాన్ని, రాష్ట్రపతిని కోరామని తెలిపారు. అయితే రాజకీయంగా తమను ఇరుకున పెట్టేందుకే అటు రాష్ట్రపతిగానీ, ఇటు ప్రధానిగానీ అపాయింట్‌మెంట్ ఇవ్వటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ గవర్నర్ కూడా ఇదే రకంగా వ్యవహరించటం శోచనీయమన్నారు. మరోవైపు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించకపోవటం మూలాన కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, గ్రాంట్లు, ఇతర సాయాలు నిలిచిపోయాయని సీఎం రేవంత్ గుర్తు చేశారు.

## భౌతికశాస్త్రంలో ముగ్గురికి నోబెల్...
## క్వాంటం ప్రపంచాన్ని కళ్లకు కట్టిన శాస్త్రవేత్తలు

**న్యూఢిల్లీఅక్టోబర్ 7ఆంధ్ర ప్రగతి :**భౌతికశాస్త్ర విభాగంలో నోబెల్ బహుమతి-2025ని ప్రకటించారు. ఈ అత్యంత ప్రతిష్ఠాత్మక అవార్డును ముగ్గురు అమెరికన్ శాస్త్రవేత్తలు సంయుక్తంగా గెలుచుకున్నారు. జాన్ క్లార్క్, మైఖేల్ హెచ్. డివోరెట్, జాన్ ఎం. మార్టినిస్‌లను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ మంగళవారం ప్రకటించింది. అణువుల స్థాయిలో మాత్రమే సాధ్యమనుకున్న క్వాంటం భౌతికశాస్త్ర సూత్రాలను, కంటికి కనిపించేంత పెద్ద ఎలక్ట్రిక్ సర్క్యూట్‌లో విజయవంతంగా ప్రదర్శించినందుకు గాను వారికి ఈ గౌరవం దక్కింది. క్వాంటం మెకానిక్స్ ప్రకారం, ఒక కణం తనకు అడ్డుగా ఉన్న గోడను సైతం దాటుకుని వెళ్లగలదు. దీనినే 'టన్నెలింగ్' అంటారు. అయితే ఇలాంటి వింత ప్రవర్తనలు కేవలం సూక్ష్మ ప్రపంచానికే పరిమితమని ఇప్పటివరకు భావించేవారు. కానీ, ఈ ముగ్గురు శాస్త్రవేత్తలు 1984-85 మధ్యలో చేసిన ప్రయోగాలతో ఈ అభిప్రాయాన్ని మార్చేశారు. వారు సూపర్ కండక్టర్లతో, మధ్యలో ఒక విద్యుత్ నిరోధక పొర (జోసెఫ్‌సన్ జంక్షన్) ఉండేలా ఒక ప్రత్యేకమైన ఎలక్ట్రిక్ సర్క్యూట్‌ను రూపొందించారు. ఈ సర్క్యూట్‌లో విద్యుత్‌ను ప్రవహింపజేసినప్పుడు, అందులోని కణాలన్నీ కలిసి ఒకే 'స్థూల కణం'గా ప్రవర్తించడాన్ని వారు గమనించారు. ఈ స్థూల కణం, ఎలాంటి అడ్డంకి లేకపోయినా క్వాంటం టన్నెలింగ్ ద్వారా సున్నా వోల్టేజ్ స్థితి నుంచి బయటపడటాన్ని వారు నిరూపించారు. అలాగే, ఈ వ్యవస్థ నిర్దిష్ట పరిమాణంలో మాత్రమే శక్తిని గ్రహించడం లేదా విడుదల చేయడాన్ని (ఎనర్జీ క్వాంటైజేషన్) కూడా ప్రయోగాత్మకంగా చూపించారు. ఈ ఆవిష్కరణపై నోబెల్ కమిటీ ఛైర్ ఓల్ ఎరిక్సన్ స్పందిస్తూ, "శతాబ్దాల నాటి క్వాంటం మెకానిక్స్ నిరంతరం కొత్త ఆశ్చర్యాలను అందిస్తుండటం అద్భుతంగా ఉంది. అన్ని డిజిటల్ టెక్నాలజీలకు క్వాంటం మెకానిక్సే పునాది కాబట్టి ఇది ఎంతో ఉపయోగకరం" అని తెలిపారు. ఈ పరిశోధనలు క్వాంటం కంప్యూటర్లు, క్వాంటం సెన్సార్లు, క్వాంటం క్రిప్టోగ్రఫీ వంటి భవిష్యత్ టెక్నాలజీల అభివృద్ధికి మార్గం సుగమం చేస్తాయని శాస్త్ర ప్రపంచం భావిస్తోంది.


## మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కమిటీ

(మొదటి పేజి తరువాయి)

ఈ కమిటీలో పలువురు కీలక అధికారులు సభ్యులుగా వ్యవహరించనున్నారు. పరిశ్రమల శాఖ, మత్స్యశాఖ కమిషనర్లతో పాటు ఏపీ కాలుష్య నియంత్రణ మండలి మెంబర్ సెక్రటరీ, కాకినాడ జిల్లా కలెక్టర్ ఇందులో ఉంటారు. స్థానిక సమస్యలపై పూర్తి అవగాహన కోసం, మత్స్యకార వర్గం నుంచి జిల్లా కలెక్టర్ నామినేట్ చేసే ప్రతినిధులకు కూడా ఈ కమిటీలో స్థానం కల్పించారు. ఉప్పాడ మత్స్యకారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు త్వరితగతిన శాశ్వత పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో ఈ కమిటీ పనిచేయనుంది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. మత్స్యకారుల సమస్యలపై తాను చేసిన సూచనకు తక్షణమే స్పందించి కమిటీ ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మత్స్యశాఖ మంత్రి అచ్చెన్నాయుడులకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ నిర్ణయంతో ఉప్పాడ మత్స్యకారుల సమస్యలకు త్వరలోనే ఒక పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# వైసీపీ డిజిటల్ బుక్... సొంత నేతలకే సెగ...

**అమరావతి అక్టోబర్ 7ఆంధ్ర ప్రగతి :**
అధికార కూటమి నేతలను లక్ష్యంగా చేసుకుని వైసీపీ ప్రారంభించిన 'డిజిటల్ బుక్' కార్యక్రమం అనూహ్యంగా ఆ పార్టీకే ఇబ్బందికరంగా మారింది. ప్రత్యర్థులపై ఫిర్యాదులు నమోదు చేయాలన్న ఉద్దేశంతో తెచ్చిన ఈ వేదికపై సొంత పార్టీ నేతలపైనే ఫిర్యాదులు అందుతున్నాయి. తాజాగా మాజీ ఎమ్మెల్యేపైనే తీవ్ర ఆరోపణలతో కూడిన ఫిర్యాదులు రావడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే, మడకశిర వైసీపీ మాజీ ఎమ్మెల్యే తిప్పేస్వామిపై ఇద్దరు బాధితులు డిజిటల్ బుక్‌లో ఫిర్యాదు చేశారు. మున్సిపల్ ఛైర్మన్ పదవి ఇప్పిస్తానని చెప్పి తన వద్ద నుంచి రూ. 25 లక్షలు తీసుకున్నారని కౌన్సిలర్ ప్రియాంక, ఆమె తండ్రి విక్రమ్ ఆరోపించారు. ఈ




మేరకు వారు డిజిటల్ బుక్‌లో తమ ఫిర్యాదును నమోదు చేశారు. ఇదే తరహాలో, అంగన్‌వాడీ హెల్పర్ ఉద్యోగం కోసం తన దగ్గర రూ. 75 వేలు తీసుకున్నారని దోక్కలపల్లి గ్రామానికి చెందిన రామరాజు అనే వ్యక్తి కూడా తిప్పేస్వామిపై ఫిర్యాదు చేయడం గమనార్హం. టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'రెడ్ బుక్'కు దీటుగా, తమ పార్టీ కార్యకర్తలకు అన్యాయం చేసే వారి వివరాలు నమోదు చేసేందుకు వైసీపీ అధినేత జగన్ ఈ డిజిటల్ బుక్‌ను ప్రారంభించారు. తాము తిరిగి అధికారంలోకి వచ్చాక ఈ బుక్‌లోని ఫిర్యాదులపై విచారణ జరిపి, దోషులను చట్టం ముందు నిలబెడతామని ఆయన హామీ ఇచ్చారు. అయితే, ఇప్పుడు సొంత పార్టీ నేతపైనే అక్రమ వసూళ్ల ఆరోపణలు రావడంతో ఈ వ్యవహారం మొదటికే మోసం తెచ్చినట్లయింది.
ప్రతిపక్షాలను ఇరుకున పెట్టాలనుకున్న అస్త్రం, ఇప్పుడు తమ మెడకే చుట్టుకోవడంతో వైసీపీ అధిష్ఠానం డైలమాలో పడింది. ఈ ఫిర్యాదులపై పార్టీ ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి.

## ఏఐ రంగంలో గ్లోబల్ హబ్‌గా మారే
# సత్తా భారత్‌కు ఉంది

**న్యూఢిల్లీఅక్టోబర్ 7ఆంధ్ర ప్రగతి :**
కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ డీప్‌ఫేక్ టెక్నాలజీ ప్రమాదంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆన్‌లైన్‌లో తన ముఖంతోనే సృష్టించిన పలు డీప్‌ఫేక్ వీడియోలు ప్రచారంలో ఉన్నాయని, ప్రజలను తప్పుదోవ పట్టించి, వాస్తవాలను వక్రీకరించేందుకే వీటిని రూపొందిస్తున్నారని ఆమె అన్నారు. ముంబైలో మంగళవారం జరిగిన 'గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2025' కార్యక్రమంలో ఆమె ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. టెక్నాలజీ పెరిగేకొద్దీ ఆర్థిక మోసాల స్వరూపం కూడా పూర్తిగా మారిపోయిందని నిర్మలా సీతారామన్ తెలిపారు. ఇదివరకటిలా ఫైర్‌వాల్స్‌ను బద్దలు కొట్టడం కాదని, ఇప్పుడు నేరుగా ప్రజల నమ్మకాన్నే హ్యాక్ చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. "కృత్రిమ మేధ (ఏఐ)ను ఉపయోగించి నేరగాళ్లు గొంతులను అనుకరిస్తున్నారు, వ్యక్తుల గుర్తింపును క్లోన్ చేసి అచ్చం నిజమైన వీడియోల లాంటివి సృష్టిస్తున్నారు. వీటి ద్వారా ప్రజలను సులభంగా మోసం చేస్తున్నారు" అని ఆమె వివరించారు.




ఇలాంటి మోసాల నుంచి పెట్టుబడిదారులను కాపాడేందుకు సెబీ, ఎన్‌పీసీఐ కీలక చర్యలు చేపట్టాయని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా సెబీలో రిజిస్టర్ అయిన బ్రోకర్ల కోసం '.%ఎతీన%', మ్యూచువల్ ఫండ్ సంస్థల కోసం '.%ఎట%' అనే ప్రత్యేకమైన యూపీఐ హ్యాండిల్స్‌ను ప్రారంభించినట్లు వెల్లడించారు. ఇప్పటికే 90 శాతానికి పైగా బ్రోకర్లు, అన్ని మ్యూచువల్ ఫండ్స్ ఈ విధానాన్ని అమలు చేస్తున్నాయని చెప్పారు. అంతేకాకుండా, 'సెబీ చెక్' అనే కొత్త ఫీచర్‌ను కూడా అందుబాటులోకి తెచ్చినట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. దీని ద్వారా పెట్టుబడిదారులు డబ్బు పంపే ముందే బ్రోకర్లు లేదా సంస్థల యూపీఐ ఐడీ, బ్యాంకు ఖాతా వివరాలను (అకౌంట్ నంబర్, ఐఎఫ్ఎస్‌సీ కోడ్) వెరిఫై చేసుకోవచ్చని సూచించారు. ఈ సదుపాయం వెబ్ పోర్టల్, సార్థి యాప్‌లో అందుబాటులో ఉంటుందని తెలిపారు.
ఫిన్‌టెక్ రంగం అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తోందని, ఆధార్, యూపీఐ, డిజిలాకర్ వంటివి ఆర్థిక కార్యకలాపాల స్వరూపాన్నే మార్చేశాయని అన్నారు. 1.3 బిలియన్ డాలర్లతో 'ఇండియా ఏఐ మిషన్' ప్రారంభించి భారత్ గ్లోబల్ ఏఐ రంగంలోకి దూసుకెళ్లిందని ఆమె గుర్తు చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ ఉత్పత్తులు, సేవలకు భారత్ ఒక గ్లోబల్ హబ్‌గా మారే సత్తా ఉందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. "బాధ్యతాయుతమైన నియంత్రణ అనేది పురోగతికి అడ్డుకట్ట కాదు, అది సురక్షితమైన ప్రయాణానికి సీట్‌బెల్ట్ లాంటిది" అని ఆమె వ్యాఖ్యానించారు.

# తెలంగాణపై టీడీపీ ఫోకస్..!

**అమరావతి అక్టోబర్ 7ఆంధ్ర ప్రగతి :**
అమరావతిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం తెలంగాణకు చెందిన పలువురు సీనియర్ టీడీపీ నేతలు చంద్రబాబుతో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ప్రధానంగా తెలంగాణ టీడీపీకి కొత్త అధ్యక్షుడిని నియమించడం, రాష్ట్ర, మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేయడం వంటి సంస్థాగత అంశాలపై చర్చించారు. ఇప్పటికే మండల అధ్యక్షుల నియామకానికి సంబంధించిన కసరత్తు పూర్తయిందని, దానిని వెంటనే పూర్తి చేయాలని నేతలు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా, తెలంగాణలో పార్టీకి 1.78 లక్షల సభ్యత్వ నమోదు పూర్తయినట్లు నేతలు చంద్రబాబుకు వివరించారు. గ్రామ స్థాయి నుంచి కార్యకర్తలు ఉత్సాహంగా ఉన్నారని, సరైన నాయకత్వం అందిస్తే పార్టీని మళ్లీ క్రియాశీలంగా మార్చవచ్చని వారు ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర అధ్యక్షుడి నియామకం ఆలస్యమైతే, తాత్కాలికంగా ముఖ్య నేతలతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని కూడా వారు సూచించారు. నేతల అభిప్రాయాలను పూర్తిగా విన్న చంద్రబాబు, పార్టీ బలోపేతంలో భాగంగా రెండు మూడు రోజుల్లో 638 మండల కమిటీలు, డివిజన్ కమిటీల నియామకం పూర్తి చేయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. వీలైనంత త్వరగా కమిటీల నియామకం పూర్తి చేసి, పార్టీ కార్యకలాపాలను ముమ్మరం చేయాలని దిశానిర్దేశం చేశారు. పార్టీని సమర్థవంతంగా నడిపించగల నాయకుడికే రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తామని ఆయన స్పష్టమైన సందేశం ఇచ్చారు. సుదీర్ఘ విరామం తర్వాత తెలంగాణ నేతలతో చంద్రబాబు సమావేశం కావడం పార్టీ వర్గాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.
ఈ సమావేశంలో పార్టీ నేతలు బక్కని నర్సింహులు, అరవింద్ కుమార్ గౌడ్, కంభంపాటి రామ్మోహన్, నన్నూరి నర్సిరెడ్డి, బంటు వెంకటేశ్వర్లు, నందమూరి సుహాసిని, ఆశోక్ గౌడ్, జోత్స్న, వాసిరెడ్డి రామనాథం, పొగాకు జైరామ్ తో పాటు పలువురు హాజరయ్యారు.

# కాంగ్రెస్‌లో 'దుమారం'!

(మొదటి పేజి తరువాయి)

పుటేజీ రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. ఈ వ్యాఖ్యలు మైక్‌లో రికార్డయి బయటకు రావడంతో వివాదం ఒక్కసారిగా భగ్గుమంది. ఇది కేవలం ఇద్దరు మంత్రుల మధ్య విభేదాలకు దారితీసినా.. 'మాదిగల ఆత్మగౌరవం' చుట్టూ తిరుగుతూ కులం రంగు పులుముకుంది. మంత్రి లక్ష్మణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడం, దళిత సంఘాలు క్షమాపణకు అల్టిమేటం జారీ చేయడంతో ఈ ఎపిసోడ్ కాంగ్రెస్ ప్రభుత్వంలో అంతర్గత సంక్షోభానికి దారితీసింది. పొరపాటును అంగీకరించకుండా 'ఇది బీఆర్ఎస్ కుట్ర' అంటూ పొన్నం చెప్పడాన్ని మంత్రి అడ్లూరి, ఆయన అనుచరులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇది పొన్నం అహంకార వైఖరికి నిదర్శనమనే అభిప్రాయం ఆ పార్టీలో వినిపిస్తోంది.

### అసలేం జరిగింది?

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా రహ్మత్ నగర్‌లో మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ మీడియా సమావేశం నిర్వహించాల్సి ఉంది. అయితే, మంత్రి లక్ష్మణ్ కాస్త ఆలస్యంగా రావడంతో పొన్నం ప్రభాకర్ అసహనానికి గురయ్యారు. పక్కనే ఉన్న మంత్రి వివేక్ చెవిలో 'మనకు టైం అంటే తెలుసు.. జీవితమంటే తెలుసు.. వారికేం తెలుసు.. ఆ.. దున్నపోతు గానికి' అని గుసగుసలాడారు. మైకులు ఆన్‌లో ఉండటంతో ఈ వ్యాఖ్యలు స్పష్టంగా రికార్డయ్యాయి. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో వివాదం మొదలైంది. సహచర మంత్రిని, అందులోనూ ఒక దళిత మంత్రిని ఉద్దేశించి బాడీ షేమింగ్ చేయడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. ఇది కేవలం లక్ష్మణ్‌కు జరిగిన అవమానం కాదని, మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని ఎమ్మార్పీఎస్ వంటి సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి.

### క్షమాపణకు ససేమిరా..
### బీఆర్ఎస్ కుట్రంటూ ఎదురుదాడి

వివాదం ముదురుతున్నా మంత్రి పొన్నం ప్రభాకర్ తీరులో మార్పు రాలేదు. తప్పును అంగీకరించి క్షమాపణ కోరాల్సింది పోయి, ఎదురుదాడికి దిగారు. తన వ్యాఖ్యలను వక్రీకరించారని, ఇదంతా బీఆర్ఎస్ సోషల్ మీడియా చేస్తున్న కుట్ర అని ఆరోపించారు. 'అడ్లూరి వ్యాఖ్యలపై నేను స్పందించను. పీసీసీ అధ్యక్షులు నాతో మాట్లాడారు.. అదే ఫైనల్' అని చెప్పడం ద్వారా ఈ వివాదాన్ని ఇంతటితో ముగించాలని చూశారు. అయితే, ఆయన వైఖరి.. సమస్యను మరింత జఠిలం చేసింది. కనీసం పశ్చాత్తాపం కూడా వ్యక్తం చేయకపోవడం పొన్నం అహంకారానికి నిదర్శనమని, ఆయనలోని దురుసుతనాన్ని ఇది బయటపెట్టిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ఇదే సమయంలో ఈ వివాదాన్ని త్వరగా పరిష్కరించకపోతే, అది ప్రభుత్వ ప్రతిష్టకు తీవ్ర భంగం కలిగించడంతో పాటు పార్టీలోని సామాజిక తరగతుల మధ్య అగాధాన్ని పెంచే ప్రమాదం ఉందని పార్టీ సీనియర్ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### అధిష్ఠానానికి ఫిర్యాదు చేస్తా : అడ్లూరి

పొన్నం వ్యాఖ్యలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తీవ్రంగా స్పందించారు. 'జరిగిన పొరపాటును ఒప్పుకొని క్షమాపణ చెబితే పొన్నంకు గౌరవం ఉంటుంది. మాదిగలు అంటే అంత చిన్న చూపా?' అని ఆయన ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేశారు. పొన్నం తన తప్పు తెలుసుకుంటాడని ఆశించానని, కానీ ఆయన మారకపోతే జరిగే పరిణామాలకు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. అంతేకాకుండా, 'నేను మాదిగను కాబట్టే నాకు మంత్రి పదవి వచ్చింది. నేను మంత్రి కావడం, మా సామాజిక తరగతిలో పుట్టడం తప్పా?' అని ప్రశ్నించారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. మంత్రి వివేక్ తన పక్కన కూర్చోవడానికి కూడా ఇష్టపడటం లేదని, ఇది ఎంతవరకు సమంజసమని ఆయన వాపోయారు.

### సర్దుబాటుకు అధిష్ఠానం యత్నం

ఈ వివాదం కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలను మరోసారి బయటపెట్టింది. సొంత పార్టీ నేతలే పొన్నం వైఖరిని తప్పుబడుతున్నారు. జగిత్యాల, ధర్మపురి నియోజకవర్గాల్లో కాంగ్రెస్ శ్రేణులు సైతం లక్ష్మణ్‌కు మద్దతుగా నిలిచి, పొన్నం తీరును తప్పుబట్టాయి. బుగ్గారం మండల కాంగ్రెస్ నాయకులు పొన్నం వ్యాఖ్యలను ఖండించారు. మరో మంత్రి శ్రీధర్‌బాబు కూడా పొన్నం వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టారు. దాంతో రంగంలోకి దిగిన టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్ ఇద్దరు మంత్రులతో మాట్లాడి వివాదాన్ని సద్దుమణిచే ప్రయత్నం చేశారు. మరోవైపు 24 గంటల్లో పొన్నం క్షమాపణ చెప్పాలని, లేదంటే ఆయన కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఎమ్మార్పీఎస్ హెచ్చరించింది. పొన్నంను కేబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలన్న డిమాండ్లు కూడా ఊపందుకున్నాయి. మొత్తం మీద, పొన్నం ప్రభాకర్ నోటి దురుసు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వానికి తలనొప్పిగా మారింది. ఈ వివాదాన్ని అధిష్ఠానం ఎలా పరిష్కరిస్తుందో వేచి చూడాలి.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

బుధవారం 8 అక్టోబర్ 2025

## మంత్రి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన డా. సింధు శ్రీ



**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 07:**నంద్యాల పట్టణంలోని ప్రముఖ జగన్ హాస్పిటల్స్ అధినేత డా. జగన్ మోహన్ రెడ్డి సతీమణి డా. సింధు శ్రీ తన కుటుంబ సభ్యులతో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీశైలం దేవస్థానం బోర్డు సభ్యురాలిగా తెలుగుదేశం పార్టీ నంద్యాల నియోజకవర్గం నుండి అవకాశం కల్పించినందుకు కూటమి ప్రభుత్వం మరియు రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు డా. సింధు శ్రీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పవిత్ర శ్రీశైలం దేవస్థానం ఆధ్యాత్మికంగా,సాంస్కృతికంగా అపారమైన ప్రాధాన్యత కలిగిన పవిత్ర స్థలమని అటువంటి గొప్ప ప్రాశస్త్యం కల్గిన దేవస్థాన సమగ్ర అభివృద్ధి, యాత్రికుల సౌకర్యాలు, మరియు భక్తులకు అందించే సేవల మెరుగుదల దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. శ్రీశైలం దేవస్థాన బోర్డులో సభ్యురాలిగా చోటు సంపాదించుకున్న డా సింధు శ్రీ సేవలు ప్రజా హితానికి, మహిళా సాధికారతకు తోడ్పడటమే కాకుండా, శ్రీశైల క్షేత్ర అభివృద్ధికి దోహదం చేయ్యాలని మనస్ఫూర్తిగా కొట్టుకుంటున్నానని మంత్రి ఫరూక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. అనిల్ కుమార్, డా జగన్ మోహన్ రెడ్డి మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్ నిర్వహించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 07:**నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఐన "ప్రజా దర్బార్ "లో రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు పాల్గొన్నారు. పలు రకాల సమస్యలతో వచ్చిన వారి నుండి అర్జీలను స్వీకరించి, ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

## మెడికల్ కళాశాలపై
## వైసీపీ డైవర్స్ రాజకీయాలు.

**పి పి పి పద్ధతిలోనే మెడికల్ కళాశాల నిర్మాణం.- ఆధునిక వైద్యం అందించేందుకు చర్యలు**

**నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా అక్టోబర్ 07:** నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఇంట్లో మంగళవారం సాయంత్రం 17 మెడికల్ కళాశాలలపై వైసీపీ తప్పుడు ప్రచారం ను తిప్పి కొడుతూ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి గత వైసీపీ జగన్ అసమర్ధత పాలనను తూర్పారబాట్టారు. డైవర్స్ పాలటెక్స్ రాజకీయాలు పక్కన పెట్టి ప్రధాన మంత్రి రాష్ట్ర పర్యటన విజయవంతం చేసి రాష్ట్రానికి నిధులు తెచ్చుకొని అభివృద్ధి చేసుకుందాం అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వైసీపీ నాయకులకు హితవు పలికారు.

## పని గంటల పెంపు బిల్లును ఉపసంహరించాలి.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 07:**పరిశ్రమలు మరియు ఫ్యాక్టరీల్లో 8 గంటల పని 13 గంటలకు పెంచుతూ అసెంబ్లీ సమావేశాల్లో బిల్లును ఆమోదించటాన్ని వ్యతిరేకిస్తూ సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గాంధీ చౌక్ సెంటర్ లో నిరసన చేయడం జరిగింది. అనంతరం సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు, కె. మహమ్మద్ గౌస్, వ్య. కా. సం. జిల్లా నాయకులు నరసింహ నాయక్, రైతు సంఘము జిల్లా సహాయ కార్యదర్శి రామచంద్రుడు లు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కార్మికుల చట్టాలు రద్దుచేసి 4 లేబరు కోడ్ లను ఆమోదించింది. కోడ్ లు అమలుచేయాటంలో భాగంగానే మన రాష్ట్ర ప్రభుత్వం పనిగంటల పెంచి కార్మికులు శ్రమను యాజమాన్యాలు మరింత దోచుకోవడానికి అవకాశం కల్పించింది. ఎక్కువ సెలవులు పొందే విధంగా ఈ సవరణలు చేస్తున్నామని చెప్పటం కార్మికులను మోసగించటానికే. కర్నాటక బీజేపీ ప్రభుత్వం మొదటగా 2023లో ఫ్యాక్టరీల చట్టానికి సవరణలు చేసి పని గంటలు రోజుకి 12 చేసింది. వారానికి 48 గంటల పని కొనసాగుతుందని, వారంలోపే 48 గంటలు పూర్తయితే మిగతా రోజులు వేతనంతో కూడిన సెలవు దినాలుగా పరిగణించబడతాయని చెప్పింది. గుజరాత్ లో బీజేపీ ప్రభుత్వం 2025 జూల్కెలో 12 గంటల పని దినం బిల్లు పాస్ చేసింది. అదేవిధంగా రాష్ట్రంలో టీడీపీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం నడుస్తోంది. కనీసం కార్మిక సంఘాలతో చర్చించకుండా నేరుగా అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టటాన్ని వ్యతిరేకిస్తున్నాం. ప్రపంచం అంతా ఆమోదించిన 8 గంటల పని, 8 గంటలు కుటుంబం, సామాజిక కార్యక్రమాలు, 8 గంటలు విశ్రాంతి పద్ధతిని మార్పు చేయటాన్ని వ్యతిరేకిస్తూ రాబోయే కాలంలో మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# వాల్మీకి మహర్షి జీవితం

## బావి తరాలకు స్ఫూర్తిదాయకం.!

**రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.**









**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 07:** నంద్యాల పట్టణంలో శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ నంద్యాల పట్టణంలోని బస్టాండు దగ్గర ఉన్న వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాల అర్పించి, మహర్షి ఆశయాలను స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ... వాల్మీకి మహర్షి సమాజానికి చూపిన మార్గం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సమానత్వం, న్యాయం, విద్యా ప్రాధాన్యత వంటి విలువలను ప్రతి ఒక్కరూ అనుసరించాలన్నారు. అలాగే నంద్యాల నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల వాల్మీకి నాయకులు బి గోవింద నాయుడు, మండ్ల గుర్రప్ప , బోయ రామకృష్ణ, కాశన్న, భూపని వెంకటేశ్వర్లు, నంద్యాల తాసిల్దార్ పత్తి శ్రీనివాసులు, పబ్బతి వేణు, అడ్వకేట్ వెంకటేశ్వర్లు బీసీ వెల్ఫేర్ అధికారులు మరియు వాల్మీకి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కలిగి ఉండాలి.





**ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్ 07:** వన్య ప్రాణుల సంరక్షణపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని చలమా సెక్షన్ ఆఫీసర్ జి విజయవర్ధన్ పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలం గాజులపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వన్యప్రాణుల వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా, వన్యప్రాణుల జీవన విధానం, వాటి సంరక్షణ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆయ ఆయన మాట్లాడుతూ.. పర్యావరణం బాగుండాలంటే చెట్లను పెంచడం, అడవులను కాపాడుకోవడం అందరి బాధ్యతని తెలిపారు. ప్రతి ఒక్కరు బాల్య దశ నుండే అడవుల పెంపకం వంటి వాటిపై అవగాహన పెంచుకొని తర్వాతి తరానికి వాటిని అందించి వన్యప్రాణులను కాపాడుకోవాలన్నారు. వన్యప్రాణులను వేటాడడం చట్టరీత్యా నేరమని అని తెలిపారు. వన్యప్రా ణులు, అటవీ సంరక్షణ అందరి బాధ్యత అని పేర్కొన్నారు. అలాగే విద్యార్థులకు వన్యప్రాణుల వారోత్సవం కార్యక్రమంపై విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అరుణకుమారి, గాజులపల్లె బీట్ ఆఫీసర్ కె. మద్దిలేటి స్వామి, ఉపాధ్యాయులు, ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

## నంద్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు.

**వాల్మీకి మహర్షి గారు రచించిన "రామాయణం మహాకావ్యం" సమస్త మానవాళికి ఆదర్శం.**






**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ అక్టోబర్ 07:** నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఆదేశాలమేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి శ్రీనివాసరెడ్డి శ్రీ వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎందరో మహానుభావులు జన్మించిన పుణ్యభూమి భారతదేశం. ఈ తరం వారు వాల్మీకి మహర్షి లాంటి మహనీయుల జీవిత చరిత్రలను తెలుసుకోవడం ద్వారా స్ఫూర్తి పొంది వారి మార్గంలో పయనించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను సునాయాసంగా సాధించగలుగుతారు. అలాంటి ఓ మహనీయుడు వాల్మీకి మహర్షి అని నేడు ఆయన జయంతిని మనం జరుపుకుంటున్నాము. వాల్మీకి మహర్షి గొప్ప మానవతా విలువలను, ఉన్నతమైన ఆదర్శ భావాలను బోధించే రామాయణం లాంటి మహాకావ్యాన్ని రచించి, సమాజానికి అందించిన వాల్మీకి మహర్షి చూపిన దారిలో మనందరం నడవాలని, నేడు ఆయన జయంతి సందర్భంగా మనమందరం వాల్మీకి మహర్షిని స్మరించుకొంటూ అందరికి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పితో పాటు ఆర్ ఐలు , ఆర్ఎస్ఐ లు, డిపిఓ అధికారులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గంటల వ్యవధిలో మిస్సింగ్ కేసును
# చేదించిన ఆత్మకూరు టౌన్ పోలీసులు.



**ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు అక్టోబర్ 07:** ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో రహమత్ నగర్ నందు నిన్నటి దినం రాధా అను ఆమె ఉదయం 10 గంటలకు ఇంటి దగ్గర నుంచి బ్యాంకుకు వెళ్లి తిరిగి 12 గంటలకు ఇంటికి వచ్చేసరికి తన కూతురు కేదారేశ్వరి వయసు 16 సంవత్సరాలు, తన మేనకోడలు మంజుల వయసు 14 సంవత్సరములు, ఇంటి దగ్గర కనిపించడం లేదని ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసింది. నంద్యాల జిల్లా ఎస్పీ సునిల్ షెరాన్ ఆదేశాలతో మరియు ఆత్మకూరు డి.ఎస్.పి రామంజి నాయక్ సూచనలతో ఆత్మకూరు పోలీసులు వెంటనే ఆత్మకూరు బస్టాండ్ సీసీ కెమెరాలను పరిశీలించి వారి చెప్పిన అనుమానిత వ్యక్తి ఫోన్ లొకేషన్ మేరకు నందికొట్కూరు ఆర్టీసీ బస్టాండ్ లో చెక్ చెయ్యడం జరిగింది. అనంతరం కర్నూలు రైల్వే స్టేషన్ నందు మరియు వారు ట్రైన్ లో డోన్ కి వెళ్లారని అనుమానంతో తర్వాత డోన్ టౌన్ రైల్వే స్టేషన్లో డోన్ సిఐ కి తెలియజేసి చెక్ చేయడమైనది. రాధా అనే ఆమె ఫిర్యాదు మేరకు ఆత్మకూరు పోలీస్ స్టేషన్ నందు గర్ల మిస్సింగ్ కేసు నమోదు చేయడమైనది. సాంకేతికపరిజ్ఞానాన్ని ఉపయోగించి వారు రాత్రి 11 గంటలకు హైదరాబాద్ బస్టాండ్ లో ఉన్నారని తెలిసింది. ఆత్మకూరు టౌన్ కి చెందిన కొందరు హైదరాబాదులో పనిచేస్తున్నటువంటి వారితో మాట్లాడి వారిని వెంటనే బస్టాండ్ కి వెళ్ళమని బస్టాండ్ లో చెక్ చేయించగా వారు బస్టాండ్ లో కనిపించడం జరిగింది. వెంటనే ఇన్స్పెక్టర్ డయల్ 100 కి ఫోన్ చేయించి పోలీసు ద్వారా వారిని పట్టుకుని వారిని బస్టాండ్ లో ఉన్నటువంటి అవుట్ పోస్ట్ నందు ఉంచడమైనది. వెంటనే ఆత్మకూరు నుంచి బయలుదేరి హైదరాబాదుకు వెళ్లి మిస్సింగ్ అయిన బాలికలను తీసుకుని హైదరాబాద్ నుంచి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి వారి యొక్క స్టేట్మెంట్లు రికార్డ్ చేసి వారి తల్లిదండ్రులకు వారి బాలికలను అప్పగించడమైనది . కేసు నమోదు చేసిన 10 గంటల వ్యవధిలో ఇద్దరు బాలికలను హైదరాబాదులో గుర్తించి వారి పిల్లలను వాళ్లకు అప్పచెప్పినందుకు వారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

మిస్సింగ్ అయిన బాలికలను కనిపెట్టి వారి తల్లిదండ్రులకు అప్పగించినందుకు ఆత్మకూరు టౌన్ పోలీసు అధికారులను వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ ఆత్మకూరు డిఎస్పి అభినందించడం జరిగింది.

# ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ శ్రీశైల పర్యటనను విజయవంతం చేద్దాం.

**తన ఆహ్వానం మన్నించి శ్రీశైల శ్రీభ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్ల దర్శనంకు వస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీకీ ప్రత్యేక ధన్యవాదములు. -నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**

**ఆంధ్ర ప్రగతి కర్నూలు జిల్లా అక్టోబర్ 07:**
నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం నల్లమల అరణ్యంలోని ప్రముఖ శైవక్షేత్రం, అష్టాదశ శక్తి పీఠం, ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటై భూ కైలాసంగా విరాజిల్లుతున్న శ్రీ భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను తన ఆహ్వానం మేరకు దర్శనం చేసుకునేందుకు ఈ నెల 16 వ తేదీ గురువారం భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శ్రీశైలం వస్తున్నారని తన ఆహ్వానం మన్నించి శ్రీశైలం వస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకీ ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ ప్రధానమంత్రి పర్యటనను విజయవంతం చేద్దామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.
మంగళవారం శ్రీశైల దేవస్థానం ట్రస్ట్ చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు, శ్రీశైల దేవస్థానం పాలకమండలి సభ్యులు మేడా మురళీధర్, రేఖా గౌడ్ లతో కలిసి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి శ్రీశైల శ్రీ భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను



దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో వీరికి స్వాగతం పలుకగా, అర్చకులు, వేదపండితులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, చైర్మన్ రమేష్ నాయుడు, సభ్యులు మేడా మురళి, రేఖలకు స్వామి, అమ్మ వార్ల దర్శనం అనంతరం శేష వస్త్రాలతో సన్మానం చేసి, తీర్థ ప్రసాదం, స్వామి, అమ్మవార్ల చిత్రపటంలు అందించి ఆశీర్వదించారు. శ్రీశైలంలోనే ఉన్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్ పి సునీల్ షేరాన్, శ్రీశైలదేవస్థానం ఈ ఓ శ్రీనివాసరావు, తదితర జిల్లా ఉన్నతాధికారులతో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉమ్మడి ప్రభుత్వంలో భాగస్వామ్యం ఉన్న టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు సమన్వయముతో భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ శ్రీశైలం పర్యటనను విజయవంతం చేద్దాం అని కోరారు. ఇప్పటికే అమరావతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డిలు, అన్ని శాఖల ఉన్నతాధికారులతో ప్రధాన మంత్రి శ్రీశైల పర్యటనవిజయవంతంపై సమీక్షా చేశారని, తిరుమల తిరుపతి దేవస్థానంలా శ్రీశైల దేవస్థానంను కూడా అభివృద్ధి చేసేందుకు, భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన ప్రతిపాదనలు తయారు చేయాలనీ, ప్రధానమంత్రి ద్వారా శ్రీశైల దేవస్థానంకు సహాయ సహకారం, నిధులు కోరుదాం అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

# నంద్యాలలో వైభవంగా వాల్మీకి మహర్షి జయంతి.

## నంద్యాలలో భారీ బైక్ ర్యాలీ,ర్యాలీ విజయవంతం.

**ప్రభుత్వం నిర్వహించే మహర్షి వాల్మీకి జయంతి భహిష్కరణ......ఎంవిఆర్పీఎస్.**





**ఆంధ్ర ప్రగతి నంద్యా అక్టోబర్ 07:**
ఆదికవి,రామాయణ మహాకావ్య రూప కర్త,రాముడిని ప్రపంచమానవాలికి పరిచయం చేసిన హిందువుల మరియు వాల్మీకుల ఆరాధ్య దైవం మహర్షి వాల్మీకి జయంతిని జరుపుకుంటున్న అందరికి మహర్షి వాల్మీకి రిజర్వేషన్ ప్రజా సమితి శుభాకాంక్షలు,వారు చూపిన కుటుంబ సంబంధాలు,మానవుల జీవన విధానం,ప్రజాజీవితంలో అనుచరించాల్సిన విధానాలను స్మరించుకుంటు వారిబాటలో నడుస్తామని నేతలు వారిని కొనియాడారు,జయంతిని పురస్కరించుకొని నంద్యాల పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు,ర్యాలీ బొగ్గులైన్ మహర్షివాల్మీకి విగ్రహం నుండి బయలు దేరి నూనెపల్లి ఫ్లై ఓవర్ మీదుగా తాలూకా పోలీస్ స్టేషన్, టెక్కే,శ్రీనివాససెంటర్,సంజీవనగర్,బస్టాండ్ కూడలి లో నున్న మహర్షి వాల్మీకి విగ్రహంనకు పూజలు నిర్వహించి అక్కడినుండి మున్సిపల్ ఆఫీస్ మీదుగా దేవనగర్ మహర్షి వాల్మీకి గుడిదగ్గరికి చేరుకోవడం జరిగింది దాదాపు 100 ద్విచక్రవాహనాలతో 200మంది వాల్మీకులు పాల్గొన్నారు పొన్నాపురం,బొగ్గులైన్, ఎంజీవోస్ కాలనీ,దేవనగర్, కానాల,చింతకుంట్ల, గోస్పాడు,చాబోలు, బిళ్లరాపురం,కోడూరు, కాంద్రపల్లి,దీబగుంట్ల, గోపవరం, గాజులపల్లి,రాయమార్పారం,అల్లినగరంఅయ్యన్నరుగు తదితర గ్రామాలనుండి పాల్గొన్నారు.ఈ సందర్భంగా బస్టాండ్ వాల్మీకి మహర్షి విగ్రహం దగ్గర మహర్షి వాల్మీకి రిజర్వేషన్ ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు బోయ పులికొండన్న,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లాలుస్వామి,ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, కార్యదర్శి జయరాం లు మాట్లాడుతూ మహర్షి వారసులకు ఆరు దశబ్దాలుగా పాలకులు చేస్తున్ననమ్మక ద్రోహానికి



నిరసనగా,రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను బహిష్కరిస్తున్నామని.. మా మహర్షి జయంతిని మేమే నిర్వహించుకుంతున్నామని : మహర్షి వాల్మీకి రిజర్వేషన్ ప్రజా సమితి రాష్ట్ర నాయకులు అన్నారు. వాల్మీకుల పట్ల, వాల్మీకుల జాతి పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణికి,అసెంబ్లీలో ఎమ్మెల్యేలు, పార్లమెంట్ లో ఎంపీలు మాట్లాడినా మరియు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకపోవడానికీ తీవ్ర నిరసనగా, మహర్షి వాల్మీకి రిజర్వేషన్ ప్రజా సమితి రాష్ట్ర కమిటీ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించబోయే మహర్షి వాల్మీకి జయంతి రాష్ట్ర స్థాయి వేడుకలను బహిష్కరించటం జరిగిందని నేతలు తెలిపారు.సంఘం నిర్ణయ ప్రకారం, ఈసారి మహర్షి వాల్మీకి జయంతిని వాల్మీకులే తమ పల్లెల్లో, తమ వీధుల్లో, తమ స్వంత ఖర్చులతో ,గౌరవంతో, ఆత్మాభిమానంతో జరుపుకుంటున్నారని ఈ సందర్భంగా మహర్షి వాల్మీకి రిజర్వేషన్ ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు బోయ పులికొండన్న,ప్రధాన కార్యదర్శి లాలుస్వామి, ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి జయరాం లు మాట్లాడుతూ...వాల్మీకులు రాష్ట్రవ్యాప్తంగా ఈ బహిష్కరణ కార్యక్రమాన్ని కింది అంశాలపై నిరసనగా చేపట్టిన్నట్లు తెలిపారు. 1కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వాల్మీకి బోయల గిరిజన రిజర్వేషన్ల అంశంలో చేసిన మోసానికి నిరసనగా, 2.ఇటు రాష్ట్ర అసెంబ్లీలో ఎమ్మెల్యేలు ఎస్ టి పునరుద్దరణపై,అటు పార్లమెంట్ లో ఎంపీలు మాట్లాడినా ముఖ్యమంత్రి ఒక్కమాట మాట్లాడకపోవటంవాల్మీకి కార్పోరేషన్‌కు ఈ వరకు ఏ విధమైన నిధులు మంజూరు చేయకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తూ."2024 ఎన్నికల ముందు ఎమ్మిగనూరు, ఆలూరు సభల్లో చంద్రబాబు నాయుడు 'అధికారంలోకి వచ్చిన వెంటనే సత్యపాల్ కమిషన్‌ను అమలు చేసి, వాల్మీకి బోయలను ఎస్ టి తెగల జాబితాలో చేర్చుతాం' అని హామీ ఇచ్చారు. కానీ ఆ హామీతో మా ఓట్లు సాధించి గద్దెపై కూర్చున్న తర్వాత, మా సమస్యలను పూర్తిగా గాలికొదిలేశారు. అని తెలిపారు.అలాగే, "కనీసం ఒక్క రూపాయి కూడా నిధులు లేని, ఒక్క కుటుంబాన్నీ ఆదుకోలేని, పనికిరాని కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి దాన్ని వాల్మీకుల అభ్యున్నతికి పెద్ద విజయంగా చూపించడం దారుణమైన మోసం" అని తీవ్రంగా విమర్శించారు.ఈ నిరసనలో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను వాల్మీకులు సమగ్రంగా బహిష్కరించామని తమ తమ పల్లెల్లో, వీధుల్లో ఆత్మగౌరవంతో, ఏకత్వంతో, భక్తితో మహర్షి వాల్మీకి జయంతిని జరుపుకుంటున్నారని మహర్షి వాల్మీకి రిజర్వేషన్ ప్రజా సమితి నాయకులు తెలియజేసారు.ఈ సమావేశంలో ఎంవిఆర్పీఎస్ నాయకులు కుమార్,శ్రీను,మధు, పుల్లయ్య,హరి, ఓబులేసు, వెంకటేశ్వర్లు, వినోద్,గిరి, సుంకులయ్య, రాజు, బైరేశ్, కళ్యాణ్, హరనాథ్, నీలు, శ్రీనివాసులు, మల్లేష్, శేఖర్, రామాంజనేయులు, రంగస్వామి, విష్ణు,హరి,సుబ్బయ్య తో పాటు దాదాపు 200 మంది వాల్మీకులు పాల్గొన్నారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పరిరక్షణకై ఉద్ధావించాలి.

## ఏపీ వ్యవసా కార్మిక సంఘం.

**ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు అక్టోబర్ 07:**
బండి ఆత్మకూరు మండలం ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల రెండవ మహాసభ బండి ఆత్మకూరులో కుళ్లాయప్ప ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం నరసింహ నాయక్ మాట్లాడుతూ.. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేయటానికి ప్రయత్నిస్తుంది మనం ఉపాధి హామీ పథకాన్ని పరిరక్షించుకోవాలి. మండల కార్యదర్శి ఎం దేవిడ్ మాట్లాడుతూ.. మండలంలో అనేక పోరాటాలు ముఖ్యంగా భూముల పట్టా కొరకు ఇళ్ల స్థలాల కొరకు పక్కా ఇళ్ల నిర్మాణం కొరకు కృషి చేయడమే కాకుండా ఉపాధి కూలీలు వేతనం తగ్గకుండా పెండింగ్ బిల్లులను ఇప్పించడానికి మండల జిల్లా కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టిన ఫలితంగా కొంతమేరకు పెండింగ్



బిల్లులు ఉపాధి వచ్చాయి ఇంకా పెండింగ్ బిల్లులు ఉన్నాయి. వెంటనే ప్రభుత్వం ఇవ్వాలి. అని అన్నారు ఈ కార్యక్రమానికి అతిథులుగా ప్రయాసంగం నాయకులు సిఐటియు నాయకుడు డి రత్నమయ్య మండల వ్యవసాయ కార్మిక సంఘం సీనియర్ నాయకులు టి రామచంద్రుడు పాల్గొని సందేశం ఇచ్చారు వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు వి సుబ్బరాయుడు మాట్లాడుతూ వ్యవసాయ కూలీలు ఐక్యంగా ఉండి పోరాడి సమస్యలు హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యదర్శి ఎం దేవిడ్ నివేదిక ప్రవేశపెట్టిన అనంతరం చర్చలు జరిగాయి. మండల నూతన కమిటీని వ్యవసాయ కార్మిక సంఘం ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా వి కుళాయి స్వామి కార్యదర్శి ఎం దేవిడ్ ఉపాధ్యక్షులుగా వి సుబ్బరాయుడు సహాయ కార్యదర్శి పెద్దన్న కమిటీ సభ్యులు 8 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది రాబోయే మూడు సంవత్సరాలకు భవిష్యత్ కార్యక్రమం పేదలందరికీ భూములు పంచాలి ఇండ్ల స్థలాలు ఇవ్వాలి. పక్కా ఇల్లు నిర్మించాలి అందరికీ సంక్షేమ పథకాలు ప్రభుత్వం నుండి అందించడానికి సంఘం పోరాటం చేయవలసిన అవసరం ఉందని మహాసభ ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది.

# ప్రధానమంత్రి పర్యటన..భద్రత చర్యలపై సమీక్ష.



**ఆంధ్ర ప్రగతి శ్రీశైలం అక్టోబర్ 07:** ఈనెల 16వ తేదీన భారతదేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నంద్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం నందు పర్యటించి శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారిని దర్శించుకోనున్న సందర్భంగా ఐజిపి ఆర్.కె రవికృష్ణ ఆధ్వర్యంలో శ్రీశైలంలోని పరిపాలన విభాగం నందు గల మీటింగ్ హాల్ నందు భద్రత ఏర్పాట్ల గురించి సంబంధిత పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రధానమంత్రి రాక సందర్భంగా హెలిపాడ్స్, రూట్ బందోబస్తు, పార్కింగ్ ప్రదేశాలు, ట్రాఫిక్ నియంత్రణపై తీసుకోవలసిన చర్యలు, ముఖ్యమైన ప్రాంతాలలో ఏర్పాటు చేయవలసిన పికెట్లు మరియు చెక్ పోస్ట్ లు మరియు ప్రధానమంత్రి పర్యటించే ప్రదేశాలలో భద్రత కట్టుదిట్టంగా నిర్వహించేలా తీసుకోవలసిన చర్యలపై సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్.కె రవికిష్ణ తో కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ , గ్రేహౌండ్స్ డిఐజి బాపూజీ, నంద్యాల ఎస్పీ సునీల్ షెరాన్ ,ప్రకాశం ఎస్పీ హర్షవర్ధన్ రాజు ,డిజిపి ఆఫీస్ అధిరాజ్ సింగ్ సింగ్ రాణా, ఈ జీ అశోక్ కుమార్, సిఐడి ఎస్పి శ్రీధర్ రావు, అదనపు ఎస్పీ యుగంధర బాబు, ఆత్మకూరు డిఎస్పి రాంజీనాయక్, శ్రీశైలం సీఐ ప్రసాదరావు నంద్యాల జిల్లా సిఐలు ఎస్సైలు పాల్గొన్నారు.

# నంద్యాల వీసీ కాలనీ నందు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన ఎన్ ఎండి ఫిరోజ్.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 07:**నంద్యాల పట్టణంలోని 34వ వార్డు వి సి కాలనీ నందు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హాజరై తన చేతులా మీదుగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎన్ ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం లాగా ఎవరి ఫోటో వేయకుండా కేవలం ఆంధ్రప్రదేశ్ అధికారిక ముద్రణ మాత్రమే వేసి స్మార్ట్ కార్డును పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ స్మార్ట్ కార్డ్ వల్ల రేషన్ సమాచారం మన మొబైల్ లోనే చూసుకోవచ్చు నెలనెలా రేషన్ పంపిణీ ఏ విధంగా తీసుకున్నామో ఎప్పటికప్పుడు మనం తెలుసుకోవచ్చు అని ప్రజలకు తెలియజేయడం జరిగిందని ప్రజలు ఈ సదావకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ 34 వ వార్డ్ ఇంచార్జ్ అహ్మద్ హుస్సేన్, మహబూబ్ భాష (గుల్లి) హారుణ్ బేగ్,భాస్కర్, ఖాజా మొహిద్దీన్ వార్డు నాయకులు అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ విందులో పాల్గొన్న మంత్రి ఎన్ఎండి ఫరూక్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా అక్టోబర్ 07:**
నంద్యాల 8 వార్డు బాలసుబ్బయ్య తోటకు చెందిన టిడిపి సీనియర్ నాయకులు పసుపులేటి నారాయణ డబ్ల్యూ.గోవిందిన్నే గ్రామంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ విందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి



ఫరూక్, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి నవీన్, పసుపులేటి నాగమణి , ఈశ్వర్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# డి బి సి డబ్ల్యూ ఓ అవినీతి పై చర్యలు తీసుకోవాలి.

**ఆర్ఎస్యు రాష్ట్ర అధ్యక్షుడుఆకుమల్ల శ్రీధర్ నాయుడు డిమాండ్.**

**ఆంధ్ర ప్రగతి విజయవాడ అక్టోబర్ 07:**
కడప జిల్లా డీబీసీ డబ్ల్యూ పై చర్యలు తీసుకోవాలని అలాగే ఏ బి సి డబ్ల్యూ వాళ్ల పై విచారణ జరపాలని రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో విజయవాడ రాష్ట్ర కేంద్రంలో బీసీ సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి ని కలిసి ఆధారాలతో సహా వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు ఆకుమల్ల శ్రీధర్ నాయుడు మాట్లాడుతూ 5 నెలల కిందట డి బి సి



డబ్ల్యూ ఓ గా ప్రకాశం జిల్లా నుంచి కడప జిల్లాకు ట్రాన్స్ఫర్ చేయడం జరిగిందని కడప జిల్లాకు వచ్చినప్పటి నుంచి ఇప్పటికి 25 మంది కడప జిల్లాలో హెచ్ డబ్ల్యు ఓల్గా విధులు నిర్వహిస్తున్నారని ఇందులో దాదాపు 15 మందికి పైగా షోకాస్ నోటీసులు ఇచ్చి వార్డులను బెదిరించి భయపెట్టి మిమ్మల్ని సస్పెండ్ చేయకుండా ఉండాలంటే మాకు డబ్బులు ఇవ్వాలని కడప నగరం లో పనిచేస్తున్న ఒక వార్డెన్ మధ్యవర్తిగా పెట్టి ఇష్ట సారంగా డబ్బులు వసూలు చేస్తా ఉందని ఆయన అన్నారుకావున వెంటనే డి బి సి డబ్ల్యూ ఓ ని నీ సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.అలాగే ఏ బి సి డబ్ల్యూ పై విచారణ జరపాలన్నారు ఆయన ప్రభుత్వానికి, ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొండం నాటి ప్రశాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షు డు రఘురామిరెడ్డి, ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ చౌదరి. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
బుధవారం 8 అక్టోబర్ 2025

# మహర్షి వాల్మీకి పట్ల భక్తి ప్రపత్తులు చాటిన నంద్యాల స్వయం సేవకులు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 07:**
నంద్యాల జిల్లా, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, సంఘ చాలక్ చిలుకూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మర్యాదా పురుషోత్తముడు ప్రభు శ్రీరాముని చరిత్రను ప్రపంచానికి అందించిన మహర్షి వాల్మీకి జయంతిని పురష్క రించుకుని, నంద్యాల పట్టణంలోని బస్టాండ్ దగ్గర ఉన్న ఆర్టీసి బస్టాండ్ సమీపంలో వెలసిన ఆయన విగ్రహానికి మాలార్పణ గావించారు. రామ నామము జీవహింస చేసి జీవనం సాగించే ఒక బోయవానిని మహర్షిగా మార్చిందని, ఆయన యావత్ మానవాలి ఆదర్శ జీవన విధానానికి చుక్కాని లాంటి శ్రీమద్రామాయణ మహా కావ్యాన్ని ప్రపంచానికి అందించారని తెలియ జేశారు.సదరు కార్యక్రమంలో నగర సంఘ చాలక్ శ్రీ కుంచా మహేశ్వర్ రెడ్డి, నగర ప్రచార ప్రముఖ చింతలపల్లి వాసు, నగర కార్యవాహ శ్రీ వీరేంద్ర తదితర స్వయం సేవకులు పాల్గొన్నారు.




# మైనారిటీలకు రూ.41.37 కోట్లు లబ్ది.!

**కూటమి ప్రభుత్వంలో 27,580 మందికి లబ్ధి. -ఇచ్చిన హామీలను నెరవేర్చడమే "కూటమి" లక్ష్యం.**

**రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి.**

**ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబరు 07:**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన "ఆటో డ్రైవర్ల సేవలో" పథకంలో భాగంగా మైనారిటీల వర్గాలకు చెందిన డ్రైవర్లకు రూ.41.37 కోట్లు లబ్ధి చేకూరిందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మంగళవారం అమరావతి లో విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సేవలో పథకం అమలు లో 27,580 మంది లబ్ధిదారులకు రూ.15,000 ప్రకారం వారి వారి అకౌంట్లకు ప్రభుత్వం నేరుగా జమ చేయడం జరిగిందని తెలిపారు. వైసిపి ప్రభుత్వ హాయంలో మైనారిటీ వర్గాలకు చెందిన డ్రైవర్లకు ఒక్కొక్కరికి కేవలం రూ.10,000 ప్రకారం 24,393 మందికి




రూ.24.39 కోట్లు మాత్రమే ఇవ్వడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన నేపథ్యంలో ఏర్పడిన ఇబ్బందుల నుండి తప్పించేందుకు అర్హులైన ఆటో, తదితర డ్రైవర్లకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు ప్రభుత్వం "ఆటో డ్రైవర్ల సేవలో " పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా 3977 మందికి, బీసీ కార్పొరేషన్ ద్వారా (బి.సి %-%ఈ ముస్లింలకు)22,975 మందికి, క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా 628 మంది మైనారిటీలకు "ఆటో డ్రైవర్ల సేవలో" పథకంలో భాగంగా ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. గత వైసిపి ప్రభుత్వం కంటే 70 శాతం మొత్తం అధికంగా కూటమి ప్రభుత్వం చెల్లించినట్లు తెలిపారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమ కార్యక్రమాలను,పథకాలను అమలు చేస్తున్నదని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

# భవిష్యత్ తరాలకు శ్రీరామచరితను అందించిన మహర్షివాల్మీకి.

**వాల్మీకుల హక్కుల కోసం పార్లమెంట్ లో వినిపిస్థా.**

**-నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**

**ఆంధ్ర ప్రగతి కర్నూలు అక్టోబర్ 07:**
భవిష్యత్ తరాలకు ఆదర్శ మూర్తి శ్రీరామచరిత్రను అందించిన ఆది కవి వాల్మీకి మహర్షి అని, వాల్మీకుల హక్కుల కోసం పార్లమెంట్ లో ప్రస్థావించి వాల్మీకులను ఎస్ టి జాబితాలో చేర్చేలా కృషి చేస్తానని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. మంగళవారం శ్రీశైల మండలం సున్నిపెంట గ్రామం పోలేరమ్మ గుడి సమీపంలో మండల వాల్మీకి సంఘం సెక్రటరీ నల్లబోతుల మల్లికార్జున ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆదికవి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేశారు.అనంతరం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ వాల్మీకి మహర్షి చరిత్ర నేటితరం వారు తెలుసు కోవాల్సిన అవసరం ఉందని, ఆదర్శ మూర్తి శ్రీ రాముడు చరిత్రను భవిష్యత్తుతరాలకు అందించిన మహానుభావులు వాల్మీకి మహర్షి



అన్నారు, వాల్మీకులను ఎస్ టి జాబితాలో చేర్చాలని తాను పార్లమెంట్ వేదిక ద్వారా మీకోసం పనిచేస్తున్నానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హామీ ఇచ్చారు. అనంతరం సున్నిపెంట పోలేరమ్మకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘ నాయకులు బోయ పక్కిరప్ప, దాసరి మల్లికార్జున, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కామినేనిపల్లె..ఆర్ ఓ ఆర్ రికార్డులు మాయం..!

**విచారణకు తహసిల్దార్ ఆదేశం.**

**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల అక్టోబర్ 07:**
సిరివెళ్ల మండల పరిధిలోని కామినేని పల్లె గ్రామ పరిధిలో ఆర్ ఓ ఆర్ రెవెన్యూ రికార్డులు మాయం అయినట్లు తాసిల్దార్ విజయశ్రీ కి మంగళవారం గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. 50 మరియు 51 సర్వే నెంబర్లలోని పొలం యజమానుల వివరాలు భూమి వివరాలకు సంబంధించిన ఆర్ఓఆర్ రికార్డులు మాయం చేశారని ఫిర్యాదు అందడంతో తాసిల్దార్ విజయ శ్రీ డిప్యూటీ తాసిల్దార్ కుమార్ మండల సర్వేయర్ మల్లయ్యకు గ్రామ విఆర్ఓ తదితర అధికారులను విచారణకు ఆదేశించారు. విచారణ నిమిత్తం కామినేనిపల్లె గ్రామంలోని సచివాలయ భవనంలో రెవెన్యూ రికార్డులను పరిశీలించగా అధికారులు నివ్వేరపోయారు. రెండు సర్వే నెంబర్లు కనిపించలేదని ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టగా అసలు విషయం బట్టబయలు అయింది. కేవలం 1 నుండి 51 వరకు సర్వే నెంబర్ల వివరాలు ఉన్న



ఆర్ఓఆర్ లో పేజీలు మాయం అయ్యాయని అధికారులు స్పష్టం చేశారు. రెండు సర్వే నెంబర్లు మాత్రమే కనిపించలేదని అనుకుంటే తీరా 1 నుంచి 51 వరకు సర్వే నెంబర్లు గల పేజీలు కనిపించడం లేదని మాయం అయ్యాయని గ్రామస్తులు విస్మయం ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఆర్ఓఆర్ రికార్డులు 1 నుండి 51 వరకు రీసర్వే నిమిత్తం విలేజ్ సర్వేయర్ షరీఫ్ కు అప్పగించినట్లు డిప్యూటీ తాసిల్దార్ కిషోర్ కుమార్ మరియు మండల సర్వేయర్ మల్లయ్య పేర్కొన్నారు. విలేజ్ సర్వేయర్ షరీఫ్ కు ఆర్ ఓ ఆర్ రికార్డులు చూడకుండానే రీ సర్వే పూర్తి చేశారా లేక రికార్డులు ఎక్కడ ఉన్నాయన్నది ఏం చేశారు ఒకవేళ రికార్డులు మొదటి నుంచి లేకపోతే తన పైస్థాయి అధికారులకు షరీఫ్ ఎందుకు సమాచారం ఇవ్వలేకపోయారని కామినేని పల్లె గ్రామస్తులు ప్రశ్నించారు. కామినేని పల్లె గ్రామ పరిధిలోగల 1 నుంచి 51 సర్వే నెంబర్లు రీ సర్వేలో భాగంగా బాధ్యత తీసుకున్న సర్వేయర్ షరీఫ్ ఆ పేజీలు ఎక్కడ ఉన్నాయో ఎలా మాయమయ్యాయో సమాధానం చెప్పాల్సి ఉందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఆర్ ఓ ఆర్ రికార్డులు చూడకుండానే సర్వే చేశారా అని రికార్డులు మాయం అయిన సంఘటనపై షరీఫ్ ను సంజయసి కోరి అధికారులు సమాధానం చెప్పాలని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. 200 సంవత్సరాల కు పైగా భారతదేశాన్ని ఏలిన బ్రిటిష్ పాలకులు రెవెన్యూ రికార్డులను సర్వే చేసి భద్రపరిచి మనకు అప్పగించారే గాని వారు ఏనాడు భూములకు సంబంధించిన రికార్డులు మాయం చేయలేదని నేడు ఎలా మాయం అయ్యాయో అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరారు.

# నంద్యాల నవ నిర్మాణ సమితికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర అవార్డు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 07:**
నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ అవార్డుకు ఎంపికైౖ కలెక్టర్ రాజకుమారి చేతులమీదుగా అవార్డు అందుకున్న స్వర్గధామం అధ్యక్షులు డాక్టర్ చిత్తులూరు మధుసూదన్ ని మంత్రి ఎన్ఎండి ఫరూక్ అభినందించారు.ఈ సందర్భంగా స్వర్గధామం అధ్యక్షులు డాక్టర్ చిత్తులూరు మధుసూదన్ మాట్లాడుతూ.. నంద్యాల నవనిర్మాణ సమితికి ఈ సంవత్సరం ప్రభుత్వం చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ అవార్డుకు ఎన్నిక చేయడం జరిగిందని, 7 ఎకరాల స్థలంలో మున్సిపాలిటీ హిందూ




శ్మశాన వాటిక "స్వర్గధామాన్ని" ఒక పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన, గౌరవప్రదమైన శ్మశాన వాటికను ఏర్పాటు చేసి అంత్యక్రియలకు కావలసిన అన్ని వసతులు సేవలను క్రమబద్ధీకరించి సేవచేసినందుకు ఈ స్వచ్ఛ ఆంధ్ర అవార్డును ఇవ్వడం జరిగిందన్నారు. అందులో పనిచేస్తున్న స్వర్గధామం సేవలకు,అలాగే స్వర్గధామం మెంబర్స్ అందరికీ గర్వకారణం. ఈ స్వర్గధామాన్ని ఇంకాస్త మెరుగైన భవిష్యత్ ప్రణాళికతో నంద్యాల చుట్టుపక్కన గ్రామాల ప్రజలకు సేవలు అందిస్తామని తెలియజేయడమైనది.

# ఇంద్రకీలాద్రికి దసరా ఆదాయం

**1030 కోట్లు దాటినట్లు అధికారుల వెల్లడి**



విజయవాడ **అక్టోబర్ 7ఆంధ్ర ప్రగతి** :విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గా మల్లేశ్వర ఆలయానికి రికార్డు స్థాయి హుండీ ఆదాయం వచ్చింది. దసరా నవరాత్రుల 11 రోజుల హుండీని మంగళవారం ఆలయ అధికారులు లెక్కించారు. 2025 దసరా హుండీ ఆదాయం రూ. 10.30 కోట్లు దాటింది. గత సంవత్సరం కంటే ఈ ఏడాది హుండీ ఆదాయం కోటి రూపాయలు ఎక్కువగా వచ్చింది. 2024 దసరా హుండీ నగదు రూ.9.32 కోట్లు కాగా.. 2025లో రూ.10.30 కోట్ల ఆదాయం చేరింది. రెండు రోజుల పాటు హుండీ లెక్కింపులు నిర్వహించారు ఆలయ అధికారులు. మొత్తం 106 సంచులు, 480 హుండీలు తెరచి లెక్కించారు. మొదటి రోజు హుండీ ఆదాయం రూ.3.57 కోట్లు, రెండో రోజు రూ. 6.73 కోట్ల ఆదాయం చేరింది. మొత్తం బంగారం 387 గ్రాములు, వెండి 19 కేజీలు 450 గ్రాములు వచ్చింది. పలు దేశాల నుంచి విదేశీ కరెన్సీ ఇచ్చారు. భక్తుల విరాళాలతో అమ్మవారి హుండీ ఆదాయం రికార్డు స్థాయికి చేరింది. ఈ మేరకు విజయవాడ ఇంద్రకీలాద్రి ఆలయ అధికారులు ఓ ప్రకటన విడుదల చేశారు.

# 1/- రూపాయికే నిర్మాణ అనుమతులు.

**పేదలకు కూటమి సర్కార్ బహుమతి.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 07:**
మంగళవారం నాడు మీడియా ప్రతినిధులతో నంద్యాల పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ నాయకులు దండు మురళీ కృష్ణ మాట్లాడుతూ%పుర, నగర పాలక సంస్థలు, నగర పంచాయతీల్లోని పేద,మధ్యతరగతి ప్రజల సొంత ఇంటి కల సాకారానికి కూటమి ప్రభుత్వం మరో వరం ఇచ్చింది అన్నారు. 50 గజాల లోపు చేపట్టే జిం1 ఇంటి నిర్మాణ అనుమతులు ఫీజు కేవలం రూపాయి మాత్రమే అని తెలిపారు.ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో పేద ప్రజలకు ఏటా రూ.6కోట్ల ఫీజుల భారం తప్పనుంది అని తెలిపారు.దేశ చరిత్రలోనే సొంత ఇంటి నిర్మాణ రంగంలో ఒక్క విప్లవాత్మకమైన నిర్ణయం కూటమి ప్రభుత్వానిదే



అన్నారు. రాష్ట్రం లో ఉన్న 123 పట్టణ, స్థానిక సంస్థల్లో ఈ సౌలభ్యం అమలు కానుంది అన్నారు.ఈ కార్యక్రమలో నంద్యాల జనసేన పార్టీ నాయకులు మరాచు గురు బాబు, నాగి వెంకటేశ్వర్లు, శనగల కిషోర్ నాయుడు, దినేష్, అశోక్, శ్రవణ్, అడ్వకేట్ లు జీ.వీ.ఎన్.ప్రసాద్, జీ.శ్రీ చైతన్య, కృష్ణ గౌడ్, డాక్టర్ జీ.రమేష్ జనసైనికుల తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ వ్యక్తులకు అప్పనంగా మెడికల్ కాలేజీలు

**ప్రభుత్వ రంగంలో వైద్య విద్యతను అందకుండా చేసే కుట్ర**

**9న నర్సీపట్నం మెడికల్ కాలేజీని సందర్శిస్తా**

**అక్టోబరు 10 నుంచి నవంబర్ 22వరకూ రచ్చబండ**

**ప్రతి పంచాయతీ నుంచి 500 మందితో సంతకాలు సేకరణ**

**వైసిపి అధినేత, మాజీసిఎం జగన్ వెల్లడి**



**అమరావతి,అక్టోబర్ 7ఆంధ్ర ప్రగతి :** ఈనెల 9న నర్సీపట్నం మెడికల్ కాలేజీని సందర్శిస్తానని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ స్పష్టం చేశారు. అలాగే అక్టోబరు 10 నుంచి నవంబర్ 22వరకూ రచ్చబండ కార్యక్రమం ఉంటుందని, మెడికల్ కాలేజీల ప్రైవటీకరణపై కరపత్రాలు పంపిణీ చేస్తామని చెప్పారు. కోటి సంతకాలను రచ్చబండ కార్యక్రమాల ద్వారా సేకరిస్తామని, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కనీసం ప్రతి పంచాయతీ నుంచి 500 మందితో సంతకాలు సేకరిస్తామన్నారు. ప్రతి నియోజకవర్గ సమన్వయ కర్త ప్రతిరోజూ రెండు గ్రామాలను సందర్శిస్తాడని, అలాగే నియోజకవర్గాల్లో రౌండ్ టేబుల్స్ ద్వారా చైతన్యపరిచే కార్యక్రమాలు ఉంటాయని వైఎస్ జగన్ చెప్పుకొచ్చారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ నేతలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కీలక విషయాలపై మాట్లాడారు. 'అక్టోబరు 28న నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు ఉంటాయి. నియోజకవర్గ స్థాయిలో ఉన్న అధికారికి డిమాండ్ పత్రాలను సమర్పించాలి. జిల్లా కేంద్రాల్లో నవంబర్ 12న ర్యాలీలు జరుగుతాయి. ఒక జిల్లాలో నేను కూడా పాల్గొంటాను. నవంబర్ 23న నియోజకవర్గ కేంద్రాల నుంచి సేకరించిన సంతకాలు జిల్లా కేంద్రానికి చేరుకుంటాయి. నవంబర్ 24న సేకరించిన సంతకాలతో కూడిన వాహనాలను జిల్లా కేంద్రంలో జెండా ఊపి విజయవాడకు తరలిస్తారు. సేకరించిన ఈ సంతకాలు గవర్నర్ గారికి అప్పగించే కార్యక్రమం తదుపరి జరుగుతుంది' అని వైఎస్ జగన్ తెలిపారు. 'ప్రభుత్వ స్కూళ్లలో ఐదు లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారు. మన హయాంలో నో వేకెన్సీ బోర్డులు చూశాం. ఎరువుల కోసం రైతులు రో÷-డడెక్కడం ఇప్పుడు చూస్తున్నాం. మన హయాంలో ఐదేళ్లలో ఎప్పుడూ అలాంటివి లేవు. ఎరువుల పంపిణీలో కూడా స్కాం చేశారు. దళారీలతో చేతులు కలిపారు. ప్రజారోగ్య వ్యవస్థను పూర్తిగా దెబ్బతీశారు. పేదలను ఇంకా అన్యాయం చేస్తున్నారు. వారిని మరింత పేదరికంలోని నెడుతున్నారు' అని మాజీ సీఎం మండిపడ్డారు. 'భవిష్యత్తులో కూడా ఉచితంగా నాణ్యమైన వైద్యం అందనీయకుండా చేస్తున్నారు. మనం కొత్తగా పెట్టిన కాలేజీలను ఇప్పుడు తన బినామీలకు, మనుషులకు తెగనమ్ముతున్నాడు. మనం వచ్చేంత వరకూ రాష్ట్రంలో ఉన్నవి 12 గవర్నమెంట్ మెడికల్ కాలేజీలు మాత్రమే. మనం ఒక విజన్‌ను ఆవిష్కరించాం. ప్రతి జిల్లాల్లో గవర్నమెంటు కాలేజీ ఉండాలన్న సంకల్పంతో 17 మెడికల్ కాలేజీలు పెట్టాం. ప్రభుత్వం స్కూళ్లు, ఆస్పత్రులు, బస్సులు ఎందుకు నడుపుతుంది.

# న్యాయమూర్తులపై పని ఒత్తిడి !

**అక్టోబర్ 7ఆంధ్ర ప్రగతి :** మనదేశ జనాభాకు తగ్గట్లుగా హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో న్యాయమూర్తుల సంఖ్యను పెంచాల్సిన తక్షణ అసవరం ఉంది. ఇప్పటికే కేసుల సంఖ్యపెరుగుతోంది. ఒక్కో కేసుకు దశాబ్దాల సమయం పడుతోంది. న్యాయమూర్తులపై ఒత్తిడి పెరుగుతోంది. రోజువారీ కేసులకే సమయం సరిపోవడం లేదు. ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న మనదేశంలో సుప్రీంకోర్టుకు 34 మంది న్యాయమూర్తులు సరిపోతారా.. అనేది కీలక ప్రశ్న. ఇక హైకోర్టుల్లో 63 లక్షలకుపైగా, దిగువ కోర్టుల్లో దాదాపు ఐదు కోట్ల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. పెండింగ్ కేసులు కొండలా పేరుకుపోవడం ఆందోళనకరం. అత్యున్నత న్యాయస్థానం చరిత్రలోనే ఎన్నడూలేనంత అత్యధికంగా 88,417 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. న్యాయం ఆలస్యం కావడమంటే న్యాయం జరగకపోవడమే అనేది ప్రతి ఒక్కరూ గ్రహించాలి. ఎందుకంటే అండర్ ట్రయల్ ఖైదీలు కేసులు తెమలక ఏళ్లుగా జైళ్లల్లో మగ్గుతున్నారు. న్యాయం కోసం కోర్టు మెట్లు ఎక్కినా ఏళ్లతరబడి కేసులు తెమలడం లేదు. రాజకీయ కేసులు తప్ప క్రిమినల్ తదితర కేసులు తేల్చడం లేదు. ఈ క్రమంలో న్యాయమూర్తుల సంఖ్యను పెంచాలి. సుప్రీం కోర్టు బెంచ్‌లను పెంచాల్సిన అవసరాన్ని గుర్తించాలి.

కోర్టుల్లో తగినంతమంది న్యాయమూర్తులను, సిబ్బందిని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉంది. లోక్ అదాలత్‌లు లాంటివి నిర్వహించి ఇరుపక్షాలు అంగీకరించిన కేసులను పరిష్కరిస్తే కోర్టులపై ఒత్తిడి తగ్గుతుంది. తీర్పులకు సమయం నిర్దేశిరచాలనే వాదన కూడా వుంది. న్యాయస్థానాలకు పూర్తిస్థాయిలో సహకరించాల్సిన కేంద్రం అనేక సందర్భాల్లో అడ్డుపడటం, అడ్డగోలుగా విమర్శలు చేయడం పరిపాటిగా వుంది. న్యాయమూర్తుల నియామకానికి ప్రత్యేకంగా ఒక జ్యుడీషియల్ కమిషన్ ఉండాలన్న చర్చ చాలాకాలంగా వుంది. అయితే నేడు కొలీజియం వ్యవస్థ ఆ బాధ్యత నిర్వహిస్తోంది. కాని కేంద్రప్రభుత్వం తన రాజకీయ ప్రయోజనాల కోసం నియామకాలను తీవ్రంగా జాప్యం చేస్తోంది. ఏవో సాకులు చూపి తిరస్కరిస్తోంది. ఇంకొన్ని సందర్భాల్లో కొలీజియం, కేంద్ర న్యాయశాఖ మధ్య వివాదాస్పదం అవుతున్నవే వున్నాయి. భారత రాజ్యాంగం, పాలన, శాసన, న్యాయ వ్యవస్థల మధ్య స్పష్టమైన లక్ష్మణరేఖలను నిర్దేశించింది. పాలకులు వాటిని ఉల్లంఘించిన సందర్భాల్లోనే ఇటువంటి పరిస్థితి ఏర్పడుతోంది. నాగరిక సమాజంలో సత్వర న్యాయం అందించడం వ్యవస్థ బాధ్యత. అందుకోసం సుప్రీంకోర్టు తీసుకుంటున్న చొరవకు కేంద్రం వీలైనంత తోడ్పాటు నందించాలి. అప్పుడే పెండింగ్‌కు అడ్డుకట్టపడటంతోపాటు సత్వర న్యాయం అందేందుకు అవకాశముంటుంది. ఎందుకంటే ఇటీవల హైదరాబాద్ జర్నలిస్టుల హౌజింగ్ సొసైటీ కేసులో దాదాపు 17 ఏళ్ల నిరీక్షణ తరవాత పరస్పర విరుద్ధ తీర్పులు వచ్చాయి. జస్టిస్ ఎన్‌వి రమణ ఇచ్చిన తీర్పుకు భిన్నంగా మళ్లీ తదుపరి సిజెఐ తీర్పు వచ్చింది. దీనిపై అప్పీల్‌కు వెళితే కేసును కొట్టివేశారు. ఇది సమాజంలో ఓ పేదవర్గాల కోసం ప్రభుత్వం అనుసరించి గృహ సంబంధ విషయం. దీంతో జర్నలిస్టులు రోడ్డున పడ్డారు. ఇందులోని మెరిట్స్‌ను గుర్తించక పోవడంతో జర్నలిస్టులు ఆందోళనకు కారణమయ్యింది. కేసులో ప్రభుత్వం కూడా గట్టిగా



వాదనలు ఇవ్వలేకపోయింది. జర్నలిస్టులకు 17 ఏళ్ల క్రితం ఎందుకు ఇంటి స్థలాలు ఇవ్వాల్సి వచ్చిందో ధర్మాసనం ముందుంచ లేపోయింది. కేసు వేసిన వారు సైతం జర్నలిస్టుల ఆర్థిక స్థితిగతులను తెలుసు కోకుండా కోర్టుకు వెళ్లారు. ఇదంతా ఎందుకుంటే కేసు ఏదాదిలోనే తేలివుంటే సమస్య వచ్చేది కాదు. అప్పుడే ప్రభుత్వాలు తగిని నిర్ణయాలు తీసుకునే వీలుండేది. కేవలం కోర్టుల్లో దశాబ్దన్నరం కాలంగా నలిగిపోచి చివరకు అన్యాయం జరగడంతో తమ సమస్యలపై నిరాహార దీక్షలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం

లోపం కూడా ఉంది. అందుకే కేసులు సత్వరంగా పరిష్కారం కావాలంటే న్యాయమూర్తుల సంఖ్యను ఇప్పుడున్న దానికి కనీసం పదివంతులు పెంచాలి. అప్పుడు త్వరగా పరిష్కారం దక్కుతుంది. జైళ్లలో మగ్గుతున్న ఎందరికో ఊరట కలుగుతుంది. లేకుంటే కేసులు తేలకుండానే ట్రయల్ ఖైదీలు జైళ్లల్లో మగ్గాల్సి వస్తోంది. జాతీయ జ్యుడీషియల్ గ్రిడ్ ఇచ్చిన తాజా సమాచారం ప్రకారం 69,605 సివిల్, 18,887 క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకు 2020 వేసవి సెలవుల సమయంలో అనేక సంస్కరణలను తీసుకొచ్చారు. ప్రస్తుత సిజెఐ బిఆర్ గవారు వేసవి సెలవుల్లోనూ పాక్షికంగా పనిచేసే పద్ధతిని తీసుకొచ్చారు. కొల్‌కతా, మహారాష్ట్ర హైకోర్టుల్లో కేసుల పెండింగ్ అత్యధికంగా ఉంది. జనాభాతో పోల్చితే న్యాయమూర్తుల నిష్పత్తి ప్రపంచ వ్యాప్తంగా పరిశీలిస్తే మనదేశంలోనే అత్యంత తక్కువగా ఉండటం కేసుల పెండింగ్‌కు కారణమవుతోందన్న వాదన ఉంది. . అమెరికాలాంటి దేశాల్లో సగటున ప్రతి 10 లక్షల జనాభాకు 150 మంది వరకూ న్యాయమూర్తులుండగా, మన దేశంలో 21 మంది న్యాయమూర్తులు మాత్రమే ఉన్నారు. కోర్టుల్లో కేసులు భారీగా పెరిగిపోవడానికి అనేక కారణాలున్నాయి. కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వ కేసులతో న్యాయస్థానాలపై ఒత్తిడి తీసుకొస్తున్నాయి. దేశంలో కార్పొరేట్, అవినీతి, నేరగ్రస్థ రాజకీయాలు రోజురోజుకూ పెచ్చుమీరుతున్నాయి. చట్టసభల సభ్యుల్లో 45 శాతం మందికిపైగా క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రాధాన్యతా క్రమంలో చట్ట సభల సభ్యులు, అధికారులపై కేసులను పరిష్కరించడం కూడా అత్యవసరం. ఇక ఇతర కారణాల విషయానికి వస్తే న్యాయవాదులు తరచూ వాయిదాలు కోరడం, స్థానికంగా పరిష్కరించదగినవి కూడా కోర్టులకు తీసుకురావడం తదితర కారణాల వల్ల అసంఖ్యాకంగా కేసులు పెరిగిపోతున్నాయి. రిటైర్డ్ న్యాయమూర్తుల సేవలు సివిల్ కేసుల విషయంలో వినియోగించుకుని సుదీర్ఘకాలంగా వాయిదాలున్న కేసుల సంగతి తేల్చాలనే సూచన ఉంది. ఏదేమయినా ఈ విషయంలో కేంద్రం ఇక ఎంతమాత్రం ఉపేక్షించకుండా హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో న్యాయమూర్తుల సంఖ్యను పెంచి , కేసుల సత్వర పరిష్కారం కోసం ప్రయత్నం చేయాల్సి ఉంది.

# 9న జగన్ ర్యాలీకి అనుమతి ఇవ్వలేం

**అనకాపల్లి ఎస్పీ తూహిన్ సిన్హా స్పష్టీకరణ**

అనకాపల్లి,**అక్టోబర్ 7ఆంధ్ర ప్రగతి :** విశాఖలో జగన్ రోడ్‌షాకు పోలీసులు అనుమతి నిరాకరించారు. ఇటీవలి కరూర్ ఘనట దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. విశాఖపట్నం నుంచి మాకవరపాలెం వరకూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రోడ్ షోకు అనుమతి ఇవ్వలేమని అనకాపల్లి జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా ప్రకటించారు. మాకవరపాలెంలో నిర్మితమవుతున్న మెడికల్ కాలేజీ పనులను పరిశీలించడానికి ఈ నెల 9వ తేదీన జగన్ రానున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం అనకాపల్లి జిల్లా ఎస్పీ కార్యాలయంలో అనకాపల్లి జిల్లా ఎస్పీ మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. మాజీ సీఎం జగన్ విశాఖ నుంచి మాకవరపాలెం వరకు 63 కిలో మీటర్ల జాతీయ రహదారిపై కాన్వాయ్‌తో రావడానికి వైసీపీ శ్రేణులు అనుమతులు కోరినట్లు తెలిపారు. విశాఖ నుంచి మాకవరపాలెం వరకు హెలికాప్టర్‌పై మాజీ




సీఎం జగన్ వచ్చేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించినట్లు చెప్పారు. జాతీయ రహదారి రోడ్డు మార్గంలో కూడళ్ల వద్ద జన సమీకరణ చేసే ఆలోచనలు చేస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు, ప్రజలకు అసౌకర్యం కలగకుండా రోడ్డు మార్గంలో మాజీ సీఎం జగన్ పర్యటించేందుకు అనుమతులు నిరాకరిస్తున్నట్లు చెప్పారు. మాకవరపాలెం మెడికల్ కళాశాల వద్ద హెలిపాడ్ ఏర్పాటు చేసి జగన్ మోహన్ రెడ్డి హెలికాప్టర్‌లో వచ్చేలా అనుమతి ఇచ్చామన్నారు. తమిళనాడులో ఇటీవల విజయ్ నిర్వహించిన రోడ్ షోలో 41 మంది ప్రాణాలు కోల్పోగా, వందమందికి పైగా గాయపడ్డారని గుర్తుచేశారు. ఇలాంటి దురదృష్ట కరమైన సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఇందులో భాగంగానే మాజీ సీఎం జగన్ 63 కిలోమీటర్ల మేర కాన్వాయ్‌తో ప్రయాణించేందుకు అనుమతిని నిరాకరించామని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా స్పష్టం చేశారు. మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఉమ్మడి విశాఖ జిల్లా పర్యటనపై ఉత్కంఠకు తెరలేపింది. రోడ్డు మార్గం ద్వారా మెడికల్ కాలేజ్ పరిశీలనకు వెళ్లేందుకు అనుమతి లభించలేదు. తమిళనాడు కరూర్‌లో తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో రోడ్డు మార్గం ద్వారా జగన్ వెళ్లేందుకు అనుమతి ఇవ్వలేదని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహీన్ సిన్హా ప్రకటించారు. జగన్ టూర్ కోసం భారీ జన సమీకరణ జరుగుతున్నందున 63 కిమీ రోడ్డు మార్గం ద్వారా వెళ్లేందుకు అవసరమైన భద్రత కల్పించడం కష్టం అని ఎస్పీ అన్నారు. హెలికాప్టర్ ద్వారా మెడికల్ కాలేజ్ పరిశీలనకు వెళ్లేందుకు అనుమతి కోరితే పరిశీలిస్తామని చెప్పారు.

# జగన్ అసమర్ధత వల్లే వైద్య కళాశాలలకు దుస్థితి

**వైసిపి పాలనా పాపాలు శాపాలుగా మారాయి -వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ఘాటు విమర్శలు**


**విశాఖపట్నంఅక్టోబర్ 7ఆంధ్ర ప్రగతి :** గత ప్రభుత్వం అసమర్థ పాలన వలన మెడికల్ కళాశాలలకు ఈ దుస్థితి వచ్చిందని ఎపి వైద్యారోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం పార్వతీపురం జిల్లాకు మెడికల్ కళాశాలను మంజూరు చేస్తే గత ఐదేళ్లలో కనీసం భూసేకరణ కూడా చేయలేదని అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వం పాపాలు తమకు శాపాలుగా మారాయని వ్యాఖ్యలు చేశారు. హాస్పిటల్ నిర్మాణానికి టెండర్లు కూడా పిలవలేదని మండిపడ్డారు. గత ఐదేళ్లలో మెడికల్ కళాశాలల నిర్మాణం కోసం పట్టించుకోలేని వైసీపీ నాయకులు ఇప్పుడు విమర్శలు చేస్తున్నారన్నారు. పాడేరులో మెడికల్ కళాశాలను వైసీపీ ప్రభుత్వం పూర్తిగా చేయక పోతే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పూర్తి చేశామని చెప్పారు. జగన్ ఆత్మ పరిశీలన చేసుకొని బాధ్యతాయుతమైన ప్రతిపక్ష నాయకునిలా వ్యవహరించాలి. జగన్‌కు అసెంబ్లీకి రమ్మని సవాల్ విసిరినా రాలేదు' అంటూ మంత్రి



సత్యకుమార్ వ్యాఖ్యలు చేశారు. వైసీపీ ప్రభుత్వం పూర్తిగా గిరిజన ప్రాంతాలను విస్మరించిందని.. గిరిజన విశ్వవిద్యాలయం రాకుండా అడ్డుకున్నారని విమర్శించారు. పీపీపీకి ప్రైవేటైజేషన్‌కు తేడా తెలియకుండా వైసీపీ నాయకులు మాట్లాడుతున్నారని మంత్రి దుయ్యబట్టారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో వైద్య కళాశాలలో నిర్మించి ఉంటే ఇప్పుడు ఈ సమస్య ఉండేది కాదన్నారు. వైద్య విద్యను రాష్ట్రంలో పేద విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతోందని స్పష్టం చేశారు. గతంలో తాము చేయలేని పనిని కూటమి ప్రభుత్వం చేసి చూపిస్తుందని వైసీపీ నాయకులు ఓర్వలేక పోతున్నారుని వ్యాఖ్యలు చేశారు.వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అనారోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చితే.. తాము ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా నిర్మాణం చేస్తున్నామని వెల్లడించారు. పాఠశాలల్లో కనీసం నిర్వహణ పనులు గత ప్రభుత్వం చేయలేదన్నారు. జగన్మోహన్ రెడ్డి నర్సీపట్నం మెడికల్ కళాశాలల పరిశీలనకు వస్తే అదే సమయంలో నేను వస్తాను. మెడికల్ కళాశాలల పరిస్థితిని జగన్‌మోహన్ రెడ్డికి వివరిస్తాను. జగన్ ప్యాలెస్ పూర్తిస్థాయిలో నిర్మాణం చేసే వరకు లోపలికి వెళ్లారా. నర్సీపట్నం మెడికల్ కళాశాల పరిశీలనకు వస్తున్న జగన్ పార్వతీపురంలో నిర్మించిన మెడికల్ కళాశాల చూసి అక్కడ పరిస్థితిని వివరించాలి. జగన్ ప్రజలను అసత్యాలు చెప్పి నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్ర ప్రజలు జగన్ కు గుణపాఠం చెప్పిన మార్పు రావడం లేదు.

# ములకలచెరువు కల్తీ మద్యం కేసు - ఎక్సైజ్ సీఐ హిమబిందుపై బదిలీవేటు

మదనపల్లి,**అక్టోబర్ 7ఆంధ్ర ప్రగతి :** అన్నమయ్య జిల్లా ములకల చెరువులో నకిలీ మద్యం తయారీ ముఠా పోలీసులకు పట్టుబడిన విషయం తెలిసిందే. కల్తీ మద్యం తయారవుతున్నా పసిగట్టలేదని ములకలచెరువు ఎక్సైజ్ సీఐ హిమబిందుపై బదిలీవేటు పడింది. విజయవాడ ఎక్సైజ్ కమిషనర్ ఆఫీస్‌కు అటాచ్ చేస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. లక్కిరెడ్డిపల్లె ఎక్సైజ్ సీఐ కిశోర్ కుమార్‌కు ములకలచెరువు బాధ్యతలు అప్పగించారు. ములకలచెరువు– మదనపల్లె పాత రోడ్డులోని కనుగొండ ఆర్చి సమీపంలో ఉన్న ఓ పాత డాబాను అవాసంగా మార్చుకుని విజయవాడకు



చెందిన జనార్దన్‌రావు, ఆయన అనుచరుడు రాజు నకిలీ మద్యం తయారు చేశారు. తమిళనాడు, ఒడిశా, విశాఖపట్నంలకు చెందిన పలువురితో తయారు చేయించి బెల్ట్‌షాపులకు సరఫరా చేశారు. ఈ విషయం ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో దాడులు నిర్వహించాలని కడప ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ వేంపల్లి చంద్రశేఖర్‌రెడ్డిని ఆదేశించారు.దీంతో ఆయన రాయచోటూ ఈఎస్ మధుసూదన్, సిబ్బందితో దాడులు చేసి రూ. 1.75 కోట్ల విలువైన నకిలీ మద్యంతో పాటు తయారీ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. మరో 15 వేల ఖాళీ సీసాలు, 1,050 లీటర్ల స్పిరిట్, సరఫరాకు ఉంచిన 1,500 లీటర్ల నకిలీ మద్యం బాటిళ్లు, ఇతర సామగ్రి, మద్యాన్ని సరఫరా చేసే వాహనాన్ని సీజ్ చేసి పలువురిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

# 60కోట్ల మోసం కేసులో విచారణ

**ముంబై పోలీస్ విచారణకు శిల్పాశెట్టి**

ముంబై,**అక్టోబర్ 7ఆంధ్ర ప్రగతి :** ఓ వ్యాపారవేత్తను రూ.60 కోట్ల మేర మోసం చేసిన కేసులో నటి శిల్పాశెట్టి దంపతులు ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ కేసులో తాజాగా శిల్పాశెట్టిని ముంబయి పోలీసులు విచారించారు. 4 గంటల పాటు విచారించిన పోలీసులు ఆమె బ్యాంక్ స్టేట్‌మెంట్ వివరాలు, ఇతర ఖర్చుల గురించి ఆరాతీసినట్లు తెలుస్తోంది. కొన్ని కీలకమైన పత్రాలు స్వాధీనం



చేసుకున్నట్లు కథనాలు వస్తున్నాయి.ఈ కేసు విషయంలో శిల్పాశెట్టి భర్త రాజ్‌కుంద్రాను కూడా ఇటీవల పోలీసులు విచారించారు. కొన్ని కంపెనీల్లో రూ.60కోట్లు పెట్టుబడులుగా పెట్టినట్లు ఆ సమయంలో ఆయన వెల్లడించారు. దీంతో ఈ నిధుల్ని నిజంగానే సంబంధిత కంపెనీలకు మళ్లించారా లేదా ఇతర వ్యక్తిగత ఖర్చులకు ఉపయోగించారా అనే దానిపైనా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇందులోభాగంగా శిల్పాను విచారించినట్లు తెలుస్తోంది. ఇక శిల్పా దంపతులు ఇటీవల థాయ్‌లాండ్ పర్యటనకు వెళ్లడానికి అనుమతి కోరుతూ బాంబే హైకోర్టులో పిటిషన్ వేయగా కోర్టు దాన్ని తిరస్కరించింది. ఈ కేసు విషయంలో స్పష్టత వచ్చేవరకూ విదేశాలకు వెళ్లడానికి వీల్లేదని పేర్కొంది.

# 16న మోడీ శ్రీశైలం పర్యటన ఖరారు

**ఏర్పాట్లను పరిశీలించిన బిజెపి అధ్యక్షుడు మాధవ్**

నంద్యాల,**అక్టోబర్ 7ఆంధ్ర ప్రగతి :** :ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈనెల 16న శ్రీశైలం క్షేత్ర పర్యటన ఖరారైందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తెలిపారు. శ్రీశైలంలో ప్రధానమంత్రి నరేంద్ర మోది పర్యటించే ప్రదేశాలైన ఛత్రపతి శివాజి స్ఫూర్తి కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించినట్లు చెప్పారు. మంగళవారం శివాజి రాజదర్బార్, శివాజి ధ్యానమందిరం ఏర్పాట్లను ఎంపీ బైరెడ్డి శబరి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ పరిశీలించారు.



అనంతరం మాధవ్ మాట్లాడుతూ.. సరళీకృత జీఎస్టీ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అనే కార్యక్రమానికి ఈనెల 16న కర్నూలులో ప్రధాని మోదీ పాల్గొంటారని తెలిపారు. ప్రధాన మంత్రి మోదీ మొదటిసారిగా శ్రీశైలం రావడం శుభ పరిణామమని అన్నారు. ప్రధాని శ్రీశైలం పర్యటనతో క్షేత్ర వైభవం మరింత పెరుగుతుందన్నారు. శ్రీశైలం ప్రాంతం యొక్క విశిష్టత టూరిజం అభివృద్ధి ఈ ప్రాంతం యొక్క విశేషాలు ప్రపంచానికి తెలిసే అవకాశం ఉందని చెప్పారు. శ్రీశైలం మల్లన్న దర్శనం అనంతరం శివాజి స్ఫూర్తి కేంద్రానికి ప్రధాన మంత్రి మోదీ చేరుకుంటారని మాధవ్ పేర్కొన్నారు.

--------

# చీఫ్ జస్టిస్‌పై దాడి అమానుషం

**దాడి చేసిన వ్యక్తిపై చర్యకు వెంకయ్య డిమాండ్**

నెల్లూరు,**అక్టోబర్ 7ఆంధ్ర ప్రగతి :** భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై జరిగిన దాడి యత్నాన్ని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు ఖండించారు. దాడికి ప్రయత్నం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇది ఛీఫ్ జస్టిస్‌కి సంబంధించిన అంశం కాదు, సమాజానికి, వ్యవస్థకి



సంబంధించిన విషయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ప్రజాప్రతినిధులు పార్టీ మారితే.. ఆ పార్టీ ద్వారా పొందిన పదవికి రాజీనామా చేయాలని వెంకయ్యనాయుడు తెలిపారు. రాజ్యాంగంలో 10వ షెడ్యూల్‌ని సవరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పార్టీ మారి మంత్రులు అవుతున్నారని ఆరోపించారు. చట్టానికి అతీతంగా ఎవరూ వ్యవహరించకూడదని సూచించారు. ప్రజలకి అందించే ఉచితాలు పరిధులు దాటుతున్నాయని వివరించారు. ప్రభుత్వాలు తాహతుకు మించి అప్పులు చేస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వాలు అప్పులు తెచ్చేటప్పుడు, ఎలా తీరుస్తారో ప్రణాళికలు అసెంబ్లీలో చర్చించాలని ఆయన కోరారు. చట్టసభల్లో కుటుంబ సభ్యులని దూషించడం సరికాదని వెంకయ్యనాయుడు హితవు పలికారు. అలాంటి వారిపై చట్టాన్ని ప్రయోగించి, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ మన దేశంలోనే ఉందని గుర్తుచేశారు. మనదేశ కీర్తిని ప్రతి ఒక్కరూ చాటాలని పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధుల క్రిమినల్ కేసులుపై రెండేళ్లలోపే విచారణ జరగాలని చెప్పారు. ప్రభుత్వాలు కోర్టుల సంఖ్యలు పెంచి, జడ్జిలని నియమించాలని కోరారు. రాజకీయ వారసత్వానికి తాను వ్యతిరేకమని వెంకయ్య నాయుడు స్పష్టం చేశారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

బుధవారం 8 అక్టోబర్ 2025

# కెప్టెన్‌గా మిచెల్ మార్ష్

## - వన్డే, టీ20 సిరీస్‌కు ఆస్ట్రేలియా జట్లు ప్రకటన



ఆస్ట్రేలియా, భారత్ జట్ల మధ్య త్వరలో వన్డే, టీ20 సిరీస్ జరగనున్నాయి. అక్టోబర్ 19న ప్రారంభమయ్యే మూడు మ్యాచ్‌ల వన్డే, ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో తలపడనున్నాయి. ఇప్పటికే భారత జట్టును ప్రకటించింది. వన్డే కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ కు బీసీసీఐ బాధ్యతలు అప్పగించింది. తాజాగా క్రికెట్ ఆస్ట్రేలియా వైట్ బాల్ సిరీస్‌ల కోసం తమ ఆటగాళ్లను ప్రకటించింది. 2 ఫార్మాట్‌లకు కెప్టెన్‌గా ఆల్ రౌండర్ మిచెల్ మార్ష్‌ను నియమించారు. క్రికెట్ ఆస్ట్రేలియా త్వరలో జరగనున్న ఇండియా వర్సెస్ ఆస్ట్రేలియా వైట్-బాల్ సిరీస్ కోసం తన జట్లను అక్టోబర్ 7న ప్రకటించింది. వన్డేల కోసం 15 మంది సభ్యుల జట్టును ఎంపిక చేయగా, తొలి రెండు టీ20లలో 14 మంది సభ్యుల జట్టును ప్రకటించింది. ఆసీస్ రెగ్యులర్ కెప్టెన్ పాట్ కమ్మిన్స్ విశ్రాంతి తీసుకున్నాడు, దాంతో మిచెల్ మార్ష్ తాత్కాలిక కెప్టెన్‌గా బాధ్యతలు తీసుకోనున్నాడు. ఆస్ట్రేలియా వన్డే వరల్డ్ కప్, భవిష్యత్ టోర్నమెంట్‌లకు జట్టును తయారుచేస్తుంది. దాంతో యువ ఆటగాళ్లు మాట్ రెన్షా, మిచెల్ ఓవెన్ వన్డేలలో అరంగేట్రం చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. ఎడమచేతి వాటం బ్యాటర్ మాట్ రెన్షా ఆస్ట్రేలియా ఏ జట్టుకు ఆడుతూ నిలకడగా రాణించాడు. దాంతో చివరికి ఆస్ట్రేలియా జాతీయ జట్టుకు న్డేలో అరంగేట్రం చేయవచ్చు. జూలైలో శ్రీలంక ఏతో జరిగిన మ్యాచ్‌లలో ఇటీవలి స్కోర్లు 80, 106, 62 అతడికి జాతీయ జట్టు నుంచి పిలుపు వచ్చేలా చేశాయి. స్టీవ్ స్మిత్, గ్లెన్ మాక్స్‌వెల్, మార్కస్ స్టోయినిస్ వంటి సీనియర్ ఆటగాళ్లు ఈ ఫార్మాట్ కు రిటైర్మెంట్ ప్రకటించడంతో 2027 న్డే ప్రపంచ కప్‌నకు ముందు ఆస్ట్రేలియా దీర్ఘకాలిక ప్లాన్ పై ఫోకస్ చేసింది. దాంతో రెన్షా మిడిల్ ఆర్డర్‌లో ఉండటం చాలా కీలకమని ఆసీస్ మేనేజ్‌మెంట్ భావించింది. టీమిండియాతో తలపడే ఆస్ట్రేలియా జట్టుకు మిఛెల్ మార్ష్ కేప్టెన్ గా వ్యవహరించనున్నాడు. గాయాల కారణంగా గ్లెన్ మాక్స్‌వెల్, ప్యాట్ కమిన్స్ చోటు దక్కించుకోలేకపోయారు. వెన్ను నొప్పితో బాధపడుతున్నాడు కమ్మిన్స్. ఇప్పుడిప్పుడే కోలుకుంటోన్నాడు. అతనికి మరింత విశ్రాంతి ఇవ్వాల్సి ఉందని క్రికెట్ ఆస్ట్రేలియా భావించింది. అతన్ని జట్టులోకి తీసుకోలేదు. కమ్మిన్స్ స్థానంలో మిచెల్ మార్ష్ కు కేప్టెన్సీ పగ్గాలు అప్పగించింది.గ్లెన్ మాక్స్‌వెల్ కూడా గాయం నుంచి కోలుకోలేదు. రిస్ట్ ఫ్రాక్చర్ కు అతను ట్రీట్మెంట్ తీసుకుంటోన్నాడు. దీంతో భారత్ తో జరగబోయే వన్డే, టీ20 జట్ల నుండి అతన్ని తప్పించారు. బిగ్ బాష్ లీగ్ నాటికి మ్యాక్స్ వెల్ కోలుకునే అవకాశం ఉంది. మిడిల్ ఆర్డర్ బ్యాటర్ మార్నస్ లబుషేన్ పై వేటు పడింది. పేలవ ఫామ్ కారణంగా జట్టులో చోటు కోల్పోయాడు.ఇండియాతో వన్డే, టీ20 సిరీస్ కోసం ఆస్ట్రేలియా జట్లు ఆస్ట్రేలియా వన్డే జట్టు: మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, కూపర్ కానోలీ, అలెక్స్ కేరీ (వికెట్ కీపర్), బెన్ ద్వార్షుయిస్, కామెరాన్ గ్రీన్, నాథన్ ఎల్లిస్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, మాథ్యూ రెన్షా, జోష్ ఇంగ్లిస్ (వికెట్ కీపర్), మిచెల్ ఓవెన్, మాథ్యూ షార్ట్, మిచెల్ స్టార్క్, ఆడమ్ జంపా. టీ20లు (మొదటి 2 మ్యాచ్‌లు): మిచెల్ మార్ష్ (కెప్టెన్), సీన్ అబాట్, జేవియర్ బార్ట్‌లెట్, నాథన్ ఎల్లిస్, టిమ్ డేవిడ్, బెన్ ద్వార్షుయిస్,జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, మాథ్యూ కుహ్నెమన్, జోష్ ఇంగ్లిస్, మార్కస్ స్టోయినిస్, మిచెల్ ఓవెన్, మాథ్యూ షార్ట్, ఆడమ్ జంపా. ఆస్ట్రేలియా పర్యటన కోసం భారత జట్టు భారత వన్డే జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కెఎల్ రాహుల్ (వికెట్ కీపర్), శ్రేయస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), అక్షర్ పటేల్, నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), హర్షిత్ రాణా, యశస్వి జైస్వాల్. భారత టీ20%×% జట్టు: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), నితీష్ కుమార్ రెడ్డి, శివం దూబే, తిలక్ వర్మ, అక్షర్ పటేల్, జితేశ్ శర్మ (వికెట్ కీపర్), సంజు సామ్సన్ (వికెట్ కీపర్), వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, రింకు సింగ్,హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్.

# చాపెల్ చేసిన తప్పు గంభీర్ కూడా చేస్తున్నాడా



గౌతమ్ గంభీర్, హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత భారత జట్టు.. వరుస పరాజయాలు ఎదుర్కొంది. స్వదేశంలో న్యూజిలాండ్ చేతుల్లో టెస్టు సిరీస్‌లో క్లీన్ స్వీప్ అయిన టీమిండియా, ఆస్ట్రేలియా టూర్‌లో టెస్టు సిరీస్ కోల్పోయింది. అయితే 2025 ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడంతో గంభీర్ ఊరట దక్కింది. ఈ సక్సెస్ తర్వాత భారత జట్టులో చాలా మార్పులు వచ్చాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్ వంటి సీనియర్లు, టెస్టు ఫార్మాట్ నుంచి తప్పుకున్నారు. తప్పుకున్నారని అనేకంటే, తప్పించారని అనడమే సమంజసమేమో! తాజాగా ఆస్ట్రేలియా టూర్‌కి ముందు రోహిత్ శర్మను వన్డే కెప్టెన్సీ నుంచి తప్పించింది భారత జట్టు. శుభ్‌మన్ గిల్‌కి వన్డే, టెస్టు కెప్టెన్సీలను అప్పగించింది. ఇది భారత క్రికెట్ ఫ్యాన్స్‌కి 20 ఏళ్ల క్రితం జరిగిన సంఘటనను గుర్తుకు తెస్తోంది. 2007లో భారత జట్టు హెడ్ కోచ్‌గా బాధ్యతలు తీసుకున్న గ్రెగ్ ఛాపెల్, సౌరవ్ గంగూలీని కెప్టెన్సీ నుంచి తప్పించి, రాహుల్ ద్రావిడ్‌కి కెప్టెన్సీ అప్పగించాడు.ఈ మార్పు, టీమిండియాపై తీవ్రంగా ప్రభావం చూపించింది. ఆరంభంలో వరుస విజయాలు అందుకున్న రాహుల్ అండ్ టీమ్, 2007 వన్డే వరల్డ్ కప్‌లో బంగ్లాదేశ్ చేతుల్లో చిత్తుగా ఓడి, గ్రూప్ స్టేజ్ నుంచే నిష్క్రమించింది. 2003 వన్డే వరల్డ్ కప్‌లో గంగూలీ కెప్టెన్సీలో ఫైనల్ చేరిన భారత జట్టు నుంచి ఇలాంటి పర్ఫామెన్స్ ఎవ్వరూ ఊహించలేదు. 2003 నుంచి 20 ఏళ్ల తర్వాత 2023లో రోహిత్ శర్మ కెప్టెన్సీలో వన్డే వరల్డ్ కప్ ఫైనల్ చేరింది భారత జట్టు. ఈసారి కూడా ఆస్ట్రేలియా చేతుల్లోనే ఫైనల్ ఓడింది. మళ్లీ 2027లో కొత్త కెప్టెన్ కెప్టెన్సీల ఆడనుంది. ఇవన్నీ చూస్తుంటే 2007 వన్డే వరల్డ్ కప్‌లో భారత జట్టుకి ఎదురైన పరాభవం, 2027 రిపీట్ అవుతుందేమోనని భారత క్రికెట్ అభిమానులు ఆందోళన చెందుతున్నారు .

# గిల్‌పై భారం పడుతోంది

## ● మాజీ ప్లేయర్ మహ్మద్ కైఫ్



భారత వన్డే కెప్టెన్ గా రోహిత్ శర్మను తప్పించి, శుభమాన్ గిల్ కు పగ్గాలు అప్పగించిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పటికే టెస్టు కెప్టెన్ గా వ్యవహరిస్తున్న గిల్.. టీ20 జట్టు వైస్ కెప్టెన్ గానూ బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. అయితే తక్కువ సమయంలో ఒకేసారి ఇన్ని బాధ్యతలు చేపట్టడం సరికాదని మాజీ ప్లేయర్ మహ్మద్ కైఫ్ వ్యాఖ్యానించాడు. నిజానికి వన్డే పగ్గాలు చేపట్టడంపై గిల్ అయిష్టంగా ఉన్నప్పటికీ, ఫోర్స్ చేసి అతనికి కెప్టెన్సీ ఇచ్చారని తాజాగా తను బాంబ్ పేల్చాడు. దీనిపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ముఖ్యంగా సోషల్ మీడియాలో ఈ వ్యవహారశైలిపై కామెంట్లు, పోస్టులతో నెటిజన్లు విరుచుకు పడుతున్నారు. చాలా తక్కువ సమయంలో గిల్ లాంటి ప్రతిభావంతుడిపై అనేక బాధ్యతలు మోపుతున్నారని సెలెక్టర్లు, టీమ్ మేనేజ్మెంట్ ను కైఫ్ విమర్శించాడు. టెస్టు కెప్టెన్ వరకు ఫర్వాలేదని, తాజాగా ఆసియాకప్ లో టీ20 వైస్ కెప్టెన్ గా నూ గిల్ ను ఎంపిక చేశారని, కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ వైదొలిగితే, తనే పగ్గాలు చేపడతాడని, అలాంటి సమయంలో ఇంత హడావిడిగా గిల్ ను కెప్టెన్సీకి ఎందుకు ఎంపిక చేశారని ప్రశ్నించాడు. 2027 వన్డే ప్రపంచకప్ వరకు వేచి చూసి, అనుభవం పంపాదించాక, అప్పుడు పగ్గాలు అప్పగిస్తే బాగుండేదని వ్యాఖ్యానించాడు. ఏదేమైనా సెలెక్టర్లు కాస్త దుందుడుకు నిర్ణయాలు తీసుకున్నారని విమర్శించాడు. నిజానికి ఐపీఎల్ ముగిసినప్పటి నుంచి భారత క్రికెట్లో రోహిత్ పేరు నానుతూనే ఉంది. ఆరంభంలో టెస్టు జట్టుకు వీడ్కోలు పలుకగా, గిల్ ను ఇంగ్లాండ్ టూర్ కు సారథిగా ఎంపిక చేశారు. అంతకుముందు 2024లో టీ20 ప్రపంచకప్ లో భారత్ విజయం సాధించింది. ఈ సందర్భంగా రోహిత్.. పొట్టి ఫార్మాట్ కు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. తాజాగా ఆసీస్ పర్యటన నేపథ్యంలో వన్డే కెప్టెన్సీ నుంచి రోహిత్ ను తప్పించి, గిల్ కు పగ్గాలు అప్పగించారు. ఈనెల 19 నుంచి ఆస్ట్రేలియాతో జరిగే వన్డే సిరీస్ కు తను కేవలం బ్యాటర్ గా మాత్రమే జట్టులో ఆడనున్నాడు. 38వ పడిలో ఉండటంతో త్వరలోనే తన కెరీర్ ముగిసినట్లేనని తాజాగా చర్చ జరుగుతోంది. ఇక ఈ టూర్ లో ఆసీస్ తో ఇండియా మూడు వన్డేలు, 5 టీ20లు ఆడనుంది. ఈ సిరీస్ తర్వాత సీనియర్లు రోహిత్, విరాట్ కోహ్లీ భవితవ్యంపై ఒక స్పష్టత రానుంది.

# రిషభ్ పంత్ రీఎంట్రీ!



టీమ్ఇండియా బ్యాటర్, వికెట్ కీపర్ రిషభ్ పంత్ అభిమానులకు గుడ్ న్యూస్. ఇంగ్లాండ్ పర్యటనలో గాయపడి, కొంతకాలం జట్టుకు దూరమైన పంత్ రీఎంట్రీకి సిద్ధమైనట్లు తెలుస్తోంది. గాయం నుంచి పూర్తిగా కోలుకున్న రిషభ్, త్వరలో జరగబోయే రంజీ ట్రోఫీలో తన సొంత జట్టు దిల్లీ తరఫున బరిలోకి దిగనున్నాడని వార్తలు వినిపిస్తున్నాయి. అలాగే జట్టులోకి రావడమే కాకుండా రంజీ ట్రోఫీలో పంత్ దిల్లీ కెప్టెన్‌గానూ వ్యవహరిస్తాడని తెలుస్తోంది. నవంబర్ లో దక్షిణాఫ్రికాతో జరిగే రెండు టెస్టుల సిరీస్‌లో పంత్ టీమ్ ఇండియాలోకి ఎంట్రీ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఇటీవల జరిగిన అండర్సన్ - తెందూల్కర్ ట్రోఫీ సమయంలో పాదానికి తీవ్ర గాయం కావడంతో పంత్ తీవ్రంగా గాయపడ్డాడు. ఆ గాయంతోనే ఓ మ్యాచ్‌లో క్రీజ్‌లోకి వచ్చి హాఫ్ సెంచరీ బాదాడు. మెడికల్ స్కానింగ్‌లో పంత్ పాదం వద్ద ఎముక విరిగినట్లు తేలడంతో కనీసం ఆరు వారాలు విశ్రాంతి అవసరమని వైద్య బృందం తెలిపింది. దీంతో అతడు ఆసియా కప్‌లో ఆడలేదు. అలాగే ప్రస్తుతం వెస్టిండీస్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లోనూ పాల్గొనలేదు. ప్రస్తుతం బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఉన్న పంత్ పూర్తిగా కోలుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రిహాబిటేషన్‌లో ఉన్న పంత్, ఈ వారం చివర్లో బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఫిట్‌నెస్ టెస్టు హాజరుకానున్నాడు. అయితే ఇప్పటికే ఫిట్‌గా ఉన్న పంత్, మొబిలిటీ వ్యాయామాలు, వెయిట్ ట్రైనింగ్ కసరత్తుల ద్వారా తన పాదాన్ని బలోపేతం చేసుకునే పనిలో ఉన్నాడు. బ్యాటింగ్ ప్రాక్టీస్‌ను కూడా చేస్తున్నాడు. బీసీసీఐ నుంచి మెడికల్ క్లియరెన్స్ వస్తే పంత్ త్వరలో జరగబోయే రంజీ ట్రోఫీలో దిల్లీ జట్టు తరఫున ఆడనున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌తో అక్టోబర్ 15 నుంచి జరిగే మ్యాచ్‌లో బరిలోకి దిగే అవకాశం ఉంది. అయితే పంత్ ఈ మ్యాచ్‌కు అందుబాటులో ఉండడం కాస్త కష్టమేనని దిల్లీ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ (డీడీసీఏ) అంచనా వేస్తోంది. పంత్ ఫిట్ నెస్ సాధించి దిల్లీ తరఫున బరిలోకి దిగితే ఆ జట్టుకు అతడే కెప్టెన్‌గా వ్యవహరించే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతానికి, ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్ జీ) కి నేతృత్వంలో వహిస్తున్న ఆయుశ్ బదోని దిల్లీ రంజీ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు.టెస్టుల్లో భారత వైస్-కెప్టెన్ అయిన పంత్, గత ఇంగ్లాండ్ పర్యటనలో అదరగొట్టాడు. ఆ సిరీస్ ఏడు ఇన్నింగ్స్‌లో 68.42 సగటుతో 479 రన్స్ బాదాడు. అందులో రెండు సెంచరీలు, మూడు హాఫ్ శతకాలు కూడా సాధించాడు. అయితే మాంచెస్టర్ టెస్టులో క్రిస్ వోక్స్ వేసిన యార్కర్ కుడి పాదాన్ని తాకడంతో పంత్ విలవిల్లాడాడు. అయినప్పటికీ, ధైర్యంగా తిరిగి బ్యాటింగ్‌కి వచ్చి జట్టుకు విలువైన రన్స్ చేశాడు. పంత్ మళ్లీ జట్టులోకి రీఎంట్రీ ఇస్తే, భారత టెస్ట్ జట్టుకు అతని అనుభవం, దూకుడు చాలా ఉపయోగపడతాయి. అయితే బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్స లెన్స్ నుంచి ఇంకా ఫిట్‌నెస్ సర్టిఫికేట్ అందకపోవడంతో అక్టోబర్ 19నుంచి ఆసీస్ తో జరగబోయే మూడు వన్డేల సిరీస్ కు పంత్ దూరంగా ఉన్నాడు. కాగా, విండీస్‌తో తాజాగా జరుగుతున్న టెస్టు సిరీస్ కు పంత్ దూరమవ్వడంతో అతడి స్థానంలో ఫస్ట్ ఛాయిస్ వికెట్ కీపర్ గా ధ్రువ్ జురెల్ ను జట్టులోకి తీసుకున్నారు. ఈ ప్లేయర్ లో అహ్మదాబాద్ లో జరిగిన టెస్టుల్లో సెంచరీ (125) తో అందరినీ ఆకట్టుకున్నాడు. వికెట్ కీపింగ్ లోనూ అదరగొట్టాడు. దీంతో ధ్రువ్ జురెల్ పై అందరూ ప్రశంసలు కురిపించారు. చాలా మంది అతన్ని స్పెషలిస్ట్ బ్యాటర్ గా ఆడించాలని కోరుతున్నారు.

# రోహిత్ శర్మకు అన్యాయమే..!

## - మాజీ క్రికెటర్లు తీవ్ర అసంతృప్తి

భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు బీసీసీఐ, ఆస్ట్రేలియా పర్యటనకు ముందు ఒక వివాదాస్పదమైన నిర్ణయం తీసుకుంది. రోహిత్ శర్మ నుంచి వన్డే కెప్టెన్సీని తప్పించి, యంగ్ ప్లేయర్ శుభ్‌మన్ గిల్‌కు కొత్త వన్డే కెప్టెన్‌గా బాధ్యతలు అప్పగించింది. ఆస్ట్రేలియాతో జరగబోయే 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో రోహిత్ శర్, విరాట్ కోహ్లీ ఆడనున్నారు.. అయితే వారు ఈ సిరీస్‌లో గిల్ కెప్టెన్సీలో ఆడాల్సి ఉంటుంది. బీసీసీఐ తీసుకున్న ఈ నిర్ణయంపై పలువురు మాజీ క్రికెటర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.భారత క్రికెట్ దిగ్గజం మహ్మద్ కైఫ్ ఈ విషయంపై బీసీసీఐ నిర్ణయాన్ని తప్పుబట్టారు. శుభ్‌మన్ గిల్‌కు వన్డే జట్టు కెప్టెన్సీని బలవంతంగా ఇచ్చారని, ఈ బాధ్యతను స్వీకరించమని అతనిపై ఒత్తిడి తీసుకొచ్చారని కైఫ్ అభిప్రాయపడ్డారు. ఇంత తక్కువ వయస్సులో గిల్‌కు ఈ భారీ బాధ్యత అప్పగించడం వల్ల, అతని వ్యక్తిగత ప్రదర్శనపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని కైఫ్ ఆందోళన వ్యక్తం చేశారు. శుభ్‌మన్ గిల్‌కు వన్డే కెప్టెన్సీ అప్పగించడంపై టీమిండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ వివరణ ఇచ్చారు. రోహిత్ శర్మ 2027 వన్డే ప్రపంచ కప్ ఆడతాడా లేదా అనే విషయంపై ఇంకా స్పష్టత లేదని అగార్కర్ అన్నారు. పైగా, టీమిండియా వచ్చే రెండేళ్లలో తక్కువ వన్డే మ్యాచ్‌లు మాత్రమే ఆడనుంది. ఈ నేపథ్యంలో వరల్డ్ కప్ సమయానికి ముందు జట్టుకు తగినన్ని మ్యాచ్‌లు ఆడే అవకాశం ఉండదు. అందుకే, శుభ్‌మన్ గిల్ ఈ లోపు కెప్టెన్సీ నిర్ణయాలు తీసుకునేందుకు పూర్తిగా సిద్ధంగా ఉండాలనే ఉద్దేశంతోనే అతనికి సారథ్య బాధ్యతలు అప్పగించినట్లు అగార్కర్ తెలిపారు.రోహిత్ శర్మ నాయకత్వంలోనే భారత జట్టు 2023 వన్డే ప్రపంచ కప్‌లో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా ఫైనల్‌కు చేరుకుంది. దురదృష్టవశాత్తు ఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో ఓటమి పాలైంది. అయినప్పటికీ, రోహిత్ కెప్టెన్సీలో టీమిండియా 2024 టీ20 ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. ఆ వెంటనే ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టైటిల్‌ను కూడా కైవసం చేసుకుంది. ఇంతటి ఘనమైన రికార్డు ఉన్నప్పటికీ, తదుపరి ప్రపంచ కప్ టోర్నీకి ముందే రోహిత్ శర్మను వన్డే కెప్టెన్సీ నుంచి తప్పించి, శుభ్‌మన్ గిల్‌కు పగ్గాలు అప్పగించడం క్రీడా వర్గాల్లో చర్చనీయాంశమైంది.



# మహిళల వన్డే ప్రపంచ కప్‌లో సౌతాఫ్రికా తొలి విజయం

## ● న్యూజిలాండ్ పై సఫారీ జట్టు 6 వికెట్ల తేడాతో విక్టరీ



మహిళల వన్డే ప్రపంచ కప్‌లో సౌతాఫ్రికా తన తొలి విజయాన్ని నమోదు చేసింది. న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో సఫారీ జట్టు 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 231 పరుగులకు ఆలౌట్ అయింది. ఈ సాధారణ లక్ష్యాన్ని సౌతాఫ్రికా 40.5 ఓవర్లలో కేవలం 4 వికెట్లు కోల్పోయి సునాయాసంగా ఛేదించింది. ఓపెనర్ తజ్మిన్ బ్రిట్స్ (101బీ 89 బంతుల్లో 15 ఫోర్లు, 1 సిక్స్) శతకంతో అద్భుతంగా ఆడి జట్టుకు సులభ విజయాన్ని అందించింది. సునే లూస్ (83లిబీ 114 బంతుల్లో 9 ఫోర్లు, 1 సిక్స్) కూడా అద్వితీయంగా రాణించింది. న్యూజిలాండ్‌కు ఇది వరుసగా రెండో ఓటమి. కాగా, మొదట బ్యాటింగ్ చేసిన కివీస్ జట్టులో కెప్టెన్ సోఫీ డివైన్ (85బీ 98 బంతుల్లో 9 ఫోర్లు) అద్భుత ఇన్నింగ్స్‌తో ఆకట్టుకుంది. బ్రూక్ (45బీ 37 బంతుల్లో 6 ఫోర్లు), జార్జియా ప్లిమ్మర్ (31), అమేలియా కెర్ (23) కొంతమేర పరుగులు సాధించారు. సుజీ బైట్స్ (0), మ్యాడ్ గ్రీన్ (4), ఇసాబెల్లా (10) నిరాశపరిచారు. సౌతాఫ్రికా బౌలర్లలో మ్లాబా 4 వికెట్లతో సత్తా చాటగా, మారిజేన్ కాప్, అయబొంగా ఖాకా, నాడిన్ డి క్లెర్క్, క్లోయ్ ట్రయాన్ ఒక్కో వికెట్ పడగొట్టారు.

# ఇక ఆషికా రంగనాథ్ ను ఆపడం కష్టమే!



వెండితెరపై వెలుగు రేఖలా తళుక్కున మెరిసే కథానాయికలు కొందరైతే, వెన్నెల ధారలా తెరపై నుంచి జారిపోయి ప్రేక్షకుల గుండె గదుల్లోకి చేరిపోయే కథానాయికలు మరికొందరు. అందం .. ఆకర్షణతో పాటు నాజూకుతనంతో ఆకట్టుకునే అలాంటి కథానాయికల జాబితాలో ఆషికా రంగనాథ్ ఒకరుగా కనిపిస్తారు. ఆషికా అంటే ఆకాశం నుంచి జారిపోయిన అందాల చందమామ అనే విషయం ఆడియన్స్ కి తొలి సినిమాతోనే అర్థమైపోయింది. 'అమిగోస్' సినిమాతో తెలుగు తెరకి పరిచయమైన ఈ తమలపాకు లాంటి అమ్మాయి, ఆ తరువాత 'నా సామిరంగ' సినిమాతో భారీ విజయాన్ని అందుకుంది. ఈ సినిమాకి ఆమె గ్లామర్ ప్రత్యేకమైన ఆకర్షణగా నిలిచింది. దాంతో ఆ సినిమాకి వెళ్లిన వాళ్లంతా థియేటర్లలో తమ మనసులు పారేసుకునే బయటికి వచ్చారు. ఇక ఈ సుందరి ఇక్కడ వరుసబెట్టి సినిమాలు చేయడం ఖాయమని అనుకున్నారు .. కానీ అలా జరగలేదు. ఆషికా ఆచితూచి కథలను ఎంచుకోవడమే ఇందుకు కారణమని అనుకోవాలి. ప్రస్తుతం ఆమె తెలుగులో 'విశ్వంభర' .. తమిళంలో 'సర్దార్ 2' .. కన్నడలో 'గత వైభవ' సినిమాలతో బిజీగా ఉంది. ఈ కన్నడ సినిమా వచ్చేనెల 14వ తేదీన థియేటర్లకు రానుంది. ఇక 'సర్దార్ 2'.. 'విశ్వంభర' కూడా భారీ అంచనాలు ఉన్న ప్రాజెక్టులే. ఈ సినిమాలు హిట్ కొడితే ఇక ఆషికను ఆపడం కష్టమేననే టాక్ బలంగా వినిపిస్తోంది. సీనియర్ స్టార్ హీరోల సరసన ఆమె బిజీగా కావడం ఖాయమేనని అంటున్నారు. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# ఓటీటీకి 'కొత్త లోక'!

ఈ మధ్య కాలంలో మలయాళంలో వచ్చిన ఒక సినిమాను గురించి ఆడియన్స్ ఎక్కువగా మాట్లాడుకున్నారు. సోషల్ మీడియాలో చర్చించుకున్నారు. మలయాళంలో ఇంతవరకూ వచ్చిన లేడీ ఓరియెంటెడ్ సినిమాలను వసూళ్ల పరంగా ఈ సినిమా బీట్ చేసింది. కేవలం 30 కోట్లతో నిర్మించిన ఈ సినిమా, 300 కోట్ల వసూళ్లను రాబట్టడం అందరినీ ఆశ్చర్య పరిచింది. ఇన్నేసి విన్యాసాలు చేసిన ఆ సినిమా పేరే 'లోక 1:చంద్ర'. తెలుగులో 'కొత్త లోక 1: చంద్ర'గా సెట్ చేశారు. కల్యాణి ప్రియదర్శన్ ప్రధానమైన పాత్రను పోషించిన ఈ సినిమాకి డొమినిక్ అరుణ్ దర్శకత్వం వహించాడు. దుల్కర్ సల్మాన్ నిర్మించిన ఈ సినిమాలో, నెస్లెన్ .. శాండీ మాస్టర్ .. అరుణ్ కురియన్ .. చందూ ముఖ్యమైన పాత్రలను పోషించారు. ఆగస్టు 28వ తేదీన విడుదలైన ఈ సినిమా, సంచలన విజయాన్ని నమోదు చేసింది. అలాంటి ఈ సినిమా, ఈ నెల 20వ తేదీ నుంచి 'జియో హాట్ స్టార్'లో స్ట్రీమింగ్ కానుంది. కథలోకి వెళితే .. చంద్ర అనే యువతి బెంగుళూర్ లోని ఒక ఇంట్లో అద్దెకి ఉంటూ ఒక హొటల్లో జాబ్ చేస్తూ ఉంటుంది. ఆ ఇంటికి ఎదురుగుండా ఉన్న ఇంట్లో 'సన్నీ' ఉంటాడు. అతనికి చంద్ర ధోరణి ఇంట్రెస్టింగ్ గా అనిపిస్తుంది. అప్పటి నుంచి ఆమెను రహస్యంగా గమనించడం మొదలుపెడతాడు. ఆమె దగ్గర సూపర్ పవర్స్ ఉన్నాయనే విషయం అతనికి తెలుస్తుంది. అప్పుడు అతను ఏం చేస్తాడు? ఆ తరువాత జరిగేదేమిటి? అనేది కథ.



# 'మిత్రమండలి' ట్రైలర్.. కావాల్సినంత ఫన్ పక్కా!



టాలీవుడ్ నటుడు ప్రియదర్శి లీడ్ రోల్ లో ఇప్పుడు లేటెస్ట్ మూవీ మిత్రమండలి చేస్తున్న విషయం తెలిసిందే. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ నిహారిక ఎన్ ఎం హీరోయిన్ గా నటిస్తున్న ఆ సినిమాలో మ్యాడ్ ఫేమ్ నటీనటులు విష్ణు ఓయ్, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. విజయేందర్ దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమాను బీవీ వర్క్స్, సప్త అశ్వ మీడియా వర్క్స్, వైరా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై బన్నీ వాస్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి కాగా.. దీపావళి కానుకగా అక్టోబర్ 16న సినిమాను రిలీజ్ చేయనున్నారు. దీంతో ప్రమోషన్స్ స్టార్ట్ చేసిన మేకర్స్.. వరుస అప్డేట్స్ ను రిలీజ్ చేస్తూ ఆసక్తిని పెంచుతున్నారు. ఇప్పటివరకు సినిమా నుంచి విడుదల చేసిన అప్డేట్స్ మంచి రెస్పాన్స్ అందుకున్నాయి. ఆడియన్స్ లో అంచనాలు పెంచాయి. ఫన్, మిస్టరీ జానర్ లో మూవీని రూపొందించినట్లు క్లియర్ గా చెప్పేశాయి. అయితే రిలీజ్ డేట్ దగ్గరపడుతుండటంతో మేకర్స్ మరింత స్పీడ్ పెంచారు. మిత్రమండలి ట్రైలర్ ను తాజాగా విడుదల చేశారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారిన ట్రైలర్.. ఆకట్టుకుంటోంది. సినీ ప్రియులను కడుపుబ్బా నవ్విస్తోంది. ప్రస్తుతం ట్రెండ్ కు అనుగుణంగా సరదా డైలాగులతో మెప్పిస్తోంది. ఒకే అమ్మాయి కోసం స్నేహితులంతా గొడవ పడడంతో ఇలాంటి మహిళా మండలి కోసమే మిత్రమండలి కనుమరుగవుతోందటూ చెప్పిన కొన్ని డైలాగ్స్ ఫుల్ ఫన్నీగా ఉన్నాయి. ముఖ్యంగా ట్రైలర్ లో రాగ్ మయూర్, ప్రసాద్, విష్ణుతో వెన్నెల కిషోర్ చేసిన కామెడీ మెయిన్ హైలెట్ గా నిలిచేలా ఉంది. సత్య, నిహారిక, వెన్నెల కిషోర్ తమ కామెడీ టైమింగ్ తో ప్రేక్షకులను నవ్విస్తున్నారు. హాస్య బ్రహ్మ బ్రహ్మానందం సన్నివేశం కూడా అందరినీ ఎంతగానో ఆకట్టుకుంటోంది. సినిమా ప్రేక్షకులకు కావాల్సినంత ఫన్ ఇస్తుందని ట్రైలర్ ద్వారా స్పష్టమవుతోంది. కాగా మూవీ విషయానికొస్తే.. బన్నీ వాస్ సమర్పిస్తున్న మిత్రమండలి చిత్రాన్ని కళ్యాణ్ మంతిన, భాను ప్రతాప, డా. విజయేందర్ రెడ్డి తీగల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. బన్నీ వాస్ ఈ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. మరి ఆయన ప్రొడక్షన్ బ్యానర్ పై తొలి మూవీగా వస్తున్న మిత్రమండలి ఎలాంటి హిట్ అవుతుందో వేచి చూడాలి.

# కింగ్ సెంచరీలో కీర్తి సురేష్!



కింగ్ నాగార్జున 100వ చిత్రం రా. కార్తిక్ దర్శకత్వంలో ప్రారంభమైన సంగతి తెలిసిందే. యాక్షన్ ప్రధానంగా సాగే చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. నాగార్జున వందవ సినిమా కావడంతో బయట నిర్మాణ సంస్థలు వేటికి అవకాశం ఇవ్వకుండా తానే స్వయంగా నిర్మించాలని నాగార్జున ముందే డిసైడ్ అయ్యారు. అనుకున్నట్లే ప్రాజెక్ట్ గ్రాండ్ గా ప్రారంభమైంది. అయితే ఇందులో హీరోయిన్ ఎవరు? అన్నది ఫైనల్ కాలేదు. సాధారణంగా లాంచింగ్ రోజునే హీరోయిన్ కూడా ఈవెంట్ లో పాల్గొని దేవుడి పటాల ముందు కొబ్బరి కాయ కొడతారు. %కానీ నాయిక ఎంపిక ఫైనల్ కాకపోవడంతో కార్యక్రమంలో గ్లామర్ కనిపించలేదు. మరి హీరోయిన్ ఛాన్స్ ఎవరికి ఇస్తున్నారు? అంటే మలయాళ బ్యూటీ కీర్తి సురేష్ పేరు తెరపైకి వచ్చింది. మేకర్స్ ఆమెతో సంప్రదింపులు జరుపుతున్నారుట. హీరోయిన్ ఎంపిక విషయంలో నాగ్ ఇన్వాల్వ్ అయినట్లు చెబుతున్నారు. ఆయన ఆదేశాలతో పాటు పాత్రకు కూడా పర్ఫెక్ట్ గా సూటువుతుందని కార్తిక్ భావించడంతో కీర్తికి టచ్ లోకి వెళ్లినట్లు తెలుస్తోంది. నాగ్ సరసన పర్ఫెక్ట్ జోడీ అవుతుంది. అమ్మడు వయసు ఇప్పటికే 33 సంవత్సరాలు. మన్మథుడు2 అనంతరం మరోసారి: సీనియర్ హీరోలతో పని చేసిన అనుభవం ఉంది. %-%భోళాశంకర్%-% లో చిరంజీవికి సోదరి పాత్రలో నటించింది. రవితేజ , నాని, మహేష్, పవన్ కళ్యాణ్ లాంటి స్టార్లకు హీరోయిన్ గా నటించింది. లేడీ ఓరియేంటెడ్ చిత్రాలు చేసింది. ఈ నేపథ్యంలో నాగ్ సరసన అన్ని రకాలుగా పక్కాగా సూటవుతుంది. నాగార్జునతో తెరను పంచుకోవడం కొత్త కాదు. గతంలో నాగార్జున హీరోగా నటించిన %-%మన్మథుడు 2%-% లో గెస్ట్ అప్పిరియన్స్ ఇచ్చింది. అప్పుడు ఆ ఛాన్స్ కూడా తీసుకుంది నాగార్జునే. ఇప్పుడదే భామను తనకు జోడీగా ఎంపిక వైపు వెళ్లడం విశేషం. కీర్తి ఎంట్రీకి సంబంధించి త్వరలో అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. సీనియర్లకు కీర్తి మంచి ఛాయిస్: ప్రస్తుతం కీర్తి సురేష్ నటిగా బిజీగా ఉంది. పలు తెలుగు, హిందీ ప్రాజెక్ట్ లు చేస్తోంది. తమిళ్ లో %-%రివాల్వర్ రీటా%-% అనే లేడీ ఓరియేంటెడ్ చిత్రంలో కూడా నటిస్తోంది. బాలీవుడ్ లో వెబ్ సిరీస్ చేస్తోంది. ఇందులో ఓ బోల్డ్ పాత్రలో కనిపించనుంది. పెళ్లికి ముందుకంటే పెళ్లైన తర్వాత అవకాశాలు పెరిగాయి అన్న విషయాన్ని ఈ అమ్మడు కూడా ప్రూవ్ చేస్తోంది.

# ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో మహేశ్ బాబు కొత్త మల్టీప్లెక్స్.. 2026 సంక్రాంతికి ప్రారంభం!






సూపర్‌స్టార్ మహేశ్ బాబు, ప్రముఖ నిర్మాణ సంస్థ ఏషియన్ సినిమాస్‌తో కలిసి అందిస్తున్న ఏఎంబీ సినిమాస్ బ్రాండ్ ఇప్పుడు హైదరాబాద్ సినిమా అభిమానులకు మరింత చేరువకానుంది. గచ్చిబౌలిలో విజయవంతమైన తమ ప్రస్థానాన్ని కొనసాగిస్తూ, తెలుగు సినిమాలకు గుండెకాయ లాంటి ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో భారీ మల్టీప్లెక్స్‌ను నిర్మిస్తున్నారు. ఏఎంబీ సినిమాస్-ఫేజ్ 2గా వస్తున్న ఈ థియేటర్ నిర్మాణ పనులు ప్రస్తుతం చివరి దశకు చేరుకున్నాయి.విశ్వసనీయ సమాచారం ప్రకారం, ఈ మల్టీప్లెక్స్‌ను 2026 సంక్రాంతి పండుగ కానుకగా ప్రేక్షకులకు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందుకోసం మహేశ్ బాబు టీమ్, ఏషియన్ సినిమాస్ బృందం పనులను వేగవంతం చేసినట్లు తెలుస్తోంది. మొత్తం 7 స్క్రీన్లతో రూపుదిద్దుకుంటున్న ఈ థియేటర్‌లో ప్రతి ఒక్కటీ అత్యుత్తమ వీక్షణ అనుభూతిని అందించేలా తీర్చిదిద్దుతున్నారు. అత్యాధునిక ప్రొజెక్షన్ టెక్నాలజీ, డాల్బీ అట్మాస్ సౌండ్ సిస్టమ్, సౌకర్యవంతమైన ప్రీమియం సీటింగ్‌తో గచ్చిబౌలి ఏఎంబీని మించిన స్థాయిలో దీనిని నిర్మిస్తున్నట్లు సమాచారం.ఈ మల్టీప్లెక్స్ ప్రారంభోత్సవంపై టాలీవుడ్‌లో ఓ ఆసక్తికరమైన ప్రచారం జరుగుతోంది. 2026 సంక్రాంతికి విడుదల కానున్న మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబినేషన్‌లోని "మన శంకర వరప్రసాద్ గారు" సినిమాతోనే ఈ థియేటర్‌లో మొదటి షో పడే అవకాశాలు ఉన్నాయని ఇండస్ట్రీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లాంటి కీలకమైన ప్రాంతంలో ఇంతటి ప్రతిష్ఠాత్మక మల్టీప్లెక్స్ రావడం పట్ల సినీ విశ్లేషకులు ఆసక్తిగా గమనిస్తున్నారు. పండుగ సీజన్‌లో ఒక్క సినిమా ద్వారానే దాదాపు 30-40 షోలతో కోటి రూపాయలకు పైగా వసూళ్లు సాధించే అవకాశం ఉందని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ కొత్త మల్టీప్లెక్స్ రాకతో ఆ ప్రాంతంలోని ఇతర థియేటర్లకు గట్టి పోటీ తప్పదని స్పష్టమవుతోంది.